# ఋతువునకు తగిన ఆత్మీయ ఆహారము

కేవలం నమ్ముము, కేవలము నమ్ముము,
సమస్తము సాధ్యమే, కేవలం...

ఎలా, ఇప్పుడు ఈ విధంగా:

ఇప్పుడు నేను నమ్ముచున్నాను, ఇప్పుడు నేను నమ్ముచున్నాను,
సమస్తము సాధ్యమే, ఇప్పుడు నేను నమ్ముచున్నాను;
ఇప్పుడు నేను నమ్ముచున్నాను, ఇప్పుడు నేను నమ్ముచున్నాను,
సమస్తము సాధ్యమే, ఇప్పుడు నేను నమ్ముచున్నాను.

మన తలలు వంచియుండగా, ఇప్పుడు మనము నిలబడేయుందాము.

ప్రభువా, ఇది ఒక పాటగా మాత్రమే కాకుండా, "ఇప్పుడు నేను నమ్ముచున్నాను!" అనేది మా హృదయ అంతరంగములో నుండి పాడుటయైయుండును గాక. ఒకసారి శిష్యులు ఇట్లన్నారు, యేసు అనేక మహత్కార్యములు చేసిన తరువాత, వారు ఇట్లన్నారు, "ప్రభువా, ఇప్పుడు మేము నమ్ముచున్నాము."

అందుకు యేసు ఇట్లన్నాడు, "మీరిప్పుడు నమ్ముచున్నారా?"

2 వారు ఇట్లన్నారు, "నీవు సమస్తమును ఎరిగినవాడవని మరియు ఎవడును నీకు బోధింపనవసరంలేదని మేము నమ్ముచున్నాము." కావున, తండ్రీ, మా బోధ నీకు అవసరంలేదు కాని, నీ బోధయే మాకు అవసరమైయున్నదని ఈ రాత్రి మేము గ్రహించుచున్నాము. కావున మేము ఎలా ప్రార్థించాలో, ఎలా జీవించాలో, మరియు ఎలా నమ్మాలో నీవు మాకు నేర్పిస్తావని మేము ప్రార్థిస్తున్నాము. ప్రభువా, ఈ రాత్రి, ఈ కూడిక ద్వారా దానిని అనుగ్రహించుము. ప్రభువా, మాకేదైనా కొదువగా ఉన్నట్లైతే, దానిని మాకు దయచేయుము. యేసు నామములో మేము దానిని అడుగుచున్నాము. ఆమేన్.

3 ఈ రాత్రి మరలా మీలో అనేకులు నిలబడియున్నారని నాకు తెలుసు. మరియు, బయట, వారు లోపలికి రాలేకున్నారని చెప్పినట్టి జనసమూహములను కలిసాను మరియు వారు వివిధమైన కార్లలో వారియొక్క రేడియో ద్వారా వింటున్నారు. మరియు మనము ఈ రాత్రి మనకు సాధ్యమైనంత త్వరగా జరిగించుటకు ప్రయత్నిస్తాము, ఆదివారము రాత్రి, మనము రోగుల కొరకు ప్రార్థనకై కేటాయిస్తాము, మనము పైన ఇక్కడికి తీసుకొనిరాగలిగే ఒక ప్రార్థనా వరుసను కలిగియుంటాము. అయితే ఈ రాత్రి మనము రోగుల కొరకు ప్రార్థించుటకై ఈ కూడికను అంకితం చేస్తున్నాము.

4 మరియు మీరు...ఈ పరిశుద్ధమైన దైవోక్తులలో, విశ్వాసములో, ఈ ఘడియయొక్క విశ్వాసములో నిర్మించబడాలని నేను కోరుచున్నాను. విశ్వాసము! ఏ కాలములో లేనటువంటి ఎక్కువ విశ్వాసము దానికి అవసరమైయుండబోవుచున్నది, ఎందుకనగా కొనిపోబడుటకు, ఇది ఎత్తబడు విశ్వాసమైయుండవలసియున్నది. మరియు కావున ఈ రాత్రి మీరు చూసినదానంతటినీ, వినినదానంతటినీ, మీరు వినినట్టి బోధించబడిన వాక్యమును, మీరు చూచినట్టి జరిగించబడిన ఆ—ఆ సూచకక్రియలను మరియు అద్భుతాలను మీరు నమ్మాలని మేము కోరుచున్నాము. మీరు దానంతటినీ మీ హృదయములో సమకూర్చుకొని, మరియు అది దేవుడా కాదా అని, దాని గురించి ఆలోచించాలని మేము కోరుచున్నాము.

5 పూర్వకాలపు ఎలీషా చెప్పినట్లు, అది ఉన్నది, "దేవుడు దేవుడైతే, ఆయనను సేవించండి." మరియు ఒక క్రైస్తవునికి అన్ని విషయములలో యేసు కేంద్రమైతే, అటువంటప్పుడు మనము సమస్తమును వదిలిపెట్టి మరియు ఆయనను హత్తుకోవలసియున్నామని నేను తలంచుచున్నాను. గుర్తుంచుకోండి, ఆయనే కేంద్రమైయున్నాడు, ఆయనే ఉత్తర నక్షత్రము, ఆయనే అంతిమము, ఆయనే సంపూర్ణతయైయున్నాడు. మరియు ఆయన ఉత్తర నక్షత్రమైనయెడల...ఉత్తర నక్షత్రాన్ని చూపించేది ఒకే ఒక్కటి కలదు, మరదే మీరు దేనితోనైతే ప్రయాణము చేస్తున్నారో అట్టి మీయొక్క దిక్సూచియైయున్నది. మరియు మీరు వాక్యమనే దిక్సూచితో ప్రయాణించునట్లు చేయడానికి నేను ప్రయత్నిస్తున్నాను, మరియు వాక్యము ఎల్లప్పుడూ ఆయన వైపే చూపిస్తుంది.

6 మరియు మనమెంతో ఘోరమైన దుఃఖము మరియు శ్రమల సమయముగుండా వెళ్తున్నట్లు మనకు అనిపించుచున్నది, కాలముయొక్క గందరగోళము మరియు దేశదేశాల మధ్య దురవస్థలు, మరియు అన్ని విధములైన సంగతులు జరుగుచున్నవి, మరియు కొన్నిసార్లు నేను చుట్టుముట్టబడినట్లు అవుతుంది, నేనెటువైపు చూసినా, అది ఒక...సముద్రము మీదనున్న నావలో ఉన్నట్లు ఉంటుంది. మరియు నావపై నాయకత్వము నాకు ఇవ్వబడినది. మరియు మనము దానిని ఎలా దాటబోవుచున్నాము? మరియు ఇదిగో నా నావ కంటే వందరెట్లు పెద్దదిగా ఉన్నట్టి, ఒక తెల్లని అల వచ్చుచున్నది. అయితే మనము వాటిని, ప్రతియొక్క దానిని అధిగమిస్తాము. "ఆయన ద్వారా మనము జయశీలులమై యున్నాము." నావికుడు, ముఖ్య నావికుడు, ఓడ చివరన తీగెను పట్టుకొనియున్నాడు, ఆయన దానిని లాగుతాడు. మనము వాటన్నిటినీ అధిగమిస్తాము.

7 ఇప్పుడు, ఈ రాత్రి, మనం త్వరపడి మరియు త్వరగా మిమ్మల్ని బయటకు పంపించుటకు...మీ దూర ప్రయాణాలను, మరియు అటువంటివాటిని, మరియు ఏ విధంగా మీరు నడుపుకుంటూ రావలసియున్నది అనే విషయమును, మరియు మీరు చేయవలసిన త్యాగమును మేము అభినందిస్తున్నాము. మరియు, చూడండి, అది నన్ను ఎటువంటి చోటుకు తెస్తుందంటే, నేను కేవలం నిలబడి మరియు మాట్లాడుచూనుండి మరియు మీకు సహాయము చేయుటకు నేను చేయగలిగిన ప్రతిదానిని చేయుటకు ఇష్టపడుతుంటాను. అయితే నేను ఇక్కడ ఉన్నప్పుడు, మనమిక్కడ ఉన్న క్షణానికి సహాయమందించుటకై, నేను

జొప్పించగలిగే ప్రతిదానిని జొప్పించడానికి నేను ప్రయత్నిస్తాను. పిదప మీరు... ప్రజలకు మీరు ఒకేసారి ఎక్కువగా చెప్తే వారు దానిని జ్ఞాపకముంచుకోలేరు. మీరు——మీరు కేవలం ఒక్క విషయమును తీసుకొని మరియు ఆ వ్యక్తి దానిని చూసేంతవరకు దానిని అతని వద్దనే ఉంచవలసియున్నది. మరియు పిదప వారు దానిని తమ హృదయములో స్థిరంగా పొందుకున్న తరువాత...,అప్పుడు వారికి వేరే దేనినైనా బోధించండి. మనము కొనసాగుచుండగా కేవలం అంచెలంచెలుగా వెళ్ళవలసియున్నాము.

8 ఇప్పుడు, మీరు ప్రార్థించుకుంటూ మరియు ధైర్యంగా ఉండండి, మరియు ఇప్పుడు ఈ రాత్రి స్వస్థత కొరకు నమ్మికయుంచండి. మనము జీవిస్తున్న కాలము గురించి మీ మనస్సులో ఏదైనా ప్రశ్న ఉన్నదని నేననుకోవడం లేదు. దేవుడు తన ప్రజల మధ్య ఉన్నాడా లేడా అనేదాని గురించి మీ మనస్సులో ఏదైనా ప్రశ్న ఉన్నదని నేను అనుకోవడం లేదు. మీరందరూ దానిని నమ్ముచున్నారని నేను నమ్ముచున్నాను. మరియు నేను...దాని గురించి నా మనస్సులో ఎటువంటి సందేహము లేదు. మరియు నా——నా——నా ప్రజలు, నా స్నేహితులు, క్రీస్తుయొక్క స్నేహితులు, క్రీస్తుయొక్క——యొక్క పిల్లలు, దానిని నమ్ముతారని నాకు తెలుసు.

9 మరియు మీరు దేవునియొద్ద నుండి ఒక వర్తమానమును కలిగియున్నారని ఎరిగియుండి మరియు మీరు దానిని ప్రజలకు ఇచ్చియుండగా, మరి ప్రజలు దానికి ప్రతిస్పందించడాన్ని చూడటం నాకు గొప్ప ఆనందాన్ని ఇస్తుంది. అప్పుడు మీరు వెనుకకు చూచి మరియు ఇట్లంటారు, "తండ్రీ, నీకు కృతజ్ఞతలు." ఓ, అప్పుడు పిల్లలు తమకొరకు పంపబడిన ఆహారమును తినడాన్ని చూడటం ఎటువంటి ఒక ఆనందము కదా! సంవత్సరాల క్రితం ఇక్కడే ఈ మందిరములో, అది ఒక దర్శనమని మీరు గ్రహిస్తున్నారా? అది నిజము, "జీవాహారము." సహోదరుడా నెవిల్, నీకు అది జ్ఞాపకమున్నదా. గొప్ప——గొప్ప సమయము!

10 ఇప్పుడు మనము తెరచుదాము, చదవబడుచున్న దానిని మీరు జాగ్రత్తగా చూడాలనుకుంటే లేదా గురుతులు పెట్టుకోవాలనుకుంటే, కేవలం... దేవుని వాక్యమును చదివి కొన్ని విషయాలు చెప్పకుండా ఒక కూడికను కలిగియుండటం తగదని నేను నమ్ముచున్నాను, అది ఒక స్వస్థత కూడికయైనా లేదా ఎటువంటి కూడికయైనా అంతే. మనందరము గ్రహించుచున్నాము. మన మధ్యన అపరిచితులు ఎవ్వరూ లేరని, నేను అనుకుంటున్నాను. అయితే స్వస్థత అనగా ఏమిటో మనందరము గ్రహించాము. అది ఎవరో మీ కొరకు చేసే విషయం కాదు; అది దేవుడు మీ కొరకు ఇదివరకే చేసిన విషయమైయున్నది. రక్షణ కూడా అదే విధంగా ఉన్నది. ఒక్కటే విషయం ఏమిటంటే, అది సత్యమని ప్రజలు నమ్మునట్లు చేయడం. మరియు దేవుడు దానిని తన వాక్యములో బోధించి మరియు పిదప దానిని నమ్మువారికి దానిని ఋజువు చేస్తాడు, ఎందుకనగా ఆయన ఇట్లు చెప్పాడు, "నమ్మువారికి సమస్తము సాధ్యమే."

11 "దేవునికి అసాధ్యమైనది ఏదియు లేదు," అని మీరంటారు. మీరు దానిని నమ్ముచున్నరా? మీకు కూడా, అసాధ్యమైనది ఏదియు లేదు. "ఏలయనగా నమ్మువారికి," (దేవుడైతే ఒక్క వ్యక్తి) "నమ్మువారికి సమస్తము సాధ్యమే." చూశారా? కాబట్టి మీరు కేవలం నమ్మగలిగితే, మీకు, మీకు అసాధ్యమైనది ఏదియు లేదు.

12 ఇప్పుడు ప్రభువు చిత్తమైతే, మొదటి రాజులు, 17వ అధ్యాయంలో, మొదటి ఏడు వచనములను నేను చదవగోరుచున్నాను.

*అంతట గిలాదు కాపురస్థుల సంబంధియును, తిష్బీయుడునైన ఏలీయా, ఆహాబుతో ఇట్లనెను, ఎవని సన్నిధిని నేను నిలువబడియున్నానో, ఇశ్రాయేలు దేవుడైన ఆ యెహోవా జీవముతోడు, నా మాట ప్రకారము గాక, ఈ సంవత్సరములలో మంచైనను వర్షమైనను పడదు.*

*పిమ్మట యెహోవా వాక్కు అతనికి ప్రత్యక్షమై, ఇట్లనెను,*

*నీవు ఇచ్చట నుండి తూర్పువైపున, తూర్పువైపునకు పోయి యోర్దానునకు ఎదురుగానున్న, కెరీతు వాగు దగ్గర దాగియుండుము.*

*మరియు, ఆ వాగు నీరు నీవు త్రాగుదువు; అక్కడ నిన్ను పోషించునట్లు నేను కాకోలములకు ఆజ్ఞాపించితిని.*

గమనించండి, "అక్కడ నిన్ను పోషించునట్లు," ఇంకెక్కడో కాదు. "అక్కడ!"

*కావున అతడు పోయి యెహోవా చొప్పున, లేదా యెహోవా మాట చొప్పున చేసెను: అతడు పోయి యోర్దానునకు ఎదురుగానున్న, కెరీతు వాగు దగ్గర నివాసము చేసెను.*

*మరియు కాకోలములు ఉదయమందు రొట్టెను మాంసమును, అస్తమయమందు రొట్టెను మాంసమును అతనియొద్దకు తీసుకొనివచ్చుచుండెను; మరియు అతడు ఆ వాగునీరు త్రాగుచుండెను.*

*కొంతకాలమైన తరువాత, దేశములో వర్షము లేదు గనుక, ఆ వాగు ఎండిపోయెను.*

13 చదవబడిన తనయొక్క వాక్యమునకు ప్రభువు తనయొక్క దీవెనలను జతచేయును గాక. మరియు ఇప్పుడు, ఈ రాత్రి, నేను అక్కడ నుండి ఒక పాఠ్యాంశమును తీసికొనగోరుచున్నాను, అది, "ఋతువునకు తగిన ఆత్మీయ ఆహారము" అని పిలువబడుతుంది. ఈ ఉదయం మనము దీనిపై—దీనిపై ఒక—ఒక పాఠమును కలిగియున్నాము "దేవునికి సేవ చేయుట, లేదా ఆ సమయము, ఆ ఋతువు, ఆ స్థలము, లేదా ఆ వ్యక్తి అయ్యుండకుండా...- ఆయనకు సేవ చేయుటకు ప్రయత్నించుట." మరియు ఇపుడు ఇది: *ఋతువునకు తగిన ఆత్మీయ ఆహారము.*

14 ఈ ప్రవక్తయైన, ఏలీయా, అతని గురించి మనకు చాలా తక్కువగా తెలుసు. అయితే అతడు దేవుని సేవకుడని, మరియు ఆ ఘడియకైన దేవుని సేవకుడని మనకు ఎరిగియున్నాము.

15 మరియు దేవుడు, ఏలీయా మీదున్న అతని ఆత్మను, ఇదివరికే మూడుసార్లు ఉపయోగించాడు, మరియు ఇంకా రెండుసార్లు ఉపయోగిస్తాడని వాగ్దానం చేశాడు; కృప నిమిత్తము, ఐదుసార్లైయున్నది. ఏలీయాపై ఆయన దానిని ఉపయోగించాడు; అది ఎలీషా మీదకు రెండంతలుగా వచ్చినది: బాప్తిస్మమిచ్చు యోహానుపై ఉండియున్నది; అన్యవధువును సమకూర్చుటకు

రావలసియున్నది; మరియు యూదులను గృహమునకు తీసుకొనివెళ్ళుటకై మోషేతో రావలసియున్నది. అది నిజము. ఏలీయాయొక్క ఆత్మను ఐదుసార్లు ఉపయోగిస్తాడని దేవుడు వాగ్దానం చేశాడు, మరియు ఇదివరకే మూడుసార్లు దానిని చేసాడు.

16 ఇప్పుడు, ఈ గొప్ప ప్రవక్త, అతడు ఎక్కడ నుండి వచ్చాడో మనకు తెలియదు. అతడు ఒక తిష్బీయుడని మనకు తెలుసు. అయితే అతడు ఎలా వచ్చాడు...

17 ప్రవక్తల గురించి మనకు కొంచెమే తెలుసు. వారు ఎక్కడనుండి వచ్చారన్నది మనకు తెలియదు. చాలా అరుదుగా...సంఘమునుండి వచ్చినవారు గాని లేదా తమ వెనుక ఎటువంటి వంశావళిని కలిగియున్నవారు గాని వచ్చినట్లు నాకు తెలియదు. వారు కేవలం భయములేని సామాన్యమైన పురుషులు, మరియు, అనేకసార్లు, విద్యలేనివారైయున్నారు. మరియు వారు, స్వయంగా వారెన్నడూ ఏమియు వ్రాయలేదు. యెషయా మరియు యిర్మీయా, వారిలో కొందరు, కొన్ని వ్రాశారు, కానీ ఈ గొప్ప వ్యక్తియైన ఏలీయా ఎన్నడూ ఒక్కటి కూడా వ్రాయలేదు. వారిలో అనేకులు వ్రాయలేదు; బహుశా వారు వ్రాయలేరేమో. అయితే వారు కరుకైన వ్యక్తులైయున్నారు. బైబిలు గ్రంథములో ఆ పూర్వకాలపు ప్రవక్తలవంటి వ్యక్తులు ఎవ్వరూ లేరు. వారు రాజ్యములను, రాజులను, ప్రజలను, సంఘములను మరియు ప్రతిదానిని ఎదిరించారు, మరియు దేవుని వాక్యముపై స్థిరముగా నిలబడ్డారు, మరియు వారు సరియైనవారని దేవుడు ఋజువు చేశాడు. వారు ఎంతో కరుకైన వ్యక్తులైయున్నారు.

18 మరియు ఈ ఏలీయా వారందరిలోకల్లా అత్యంత కరుకైనవాడు. అతడు అరణ్యవాసియైయున్నాడు. అతడు అరణ్యములో నుండి బయటకు వచ్చాడు; అతడు అరణ్యములో జీవించాడు. అతడు రోమముల వస్త్రమును ధరించుకున్నాడని బైబిలు చెప్పినది. అతడు తన చుట్టూ, గొఱ్ఱె చర్మమును చుట్టుకున్నాడు, మరియు తన నడుము చుట్టూ, ఒంటె చర్మపు తోలును చుట్టుకున్నాడు. చాలా...అతని ముఖం మీద వెంట్రుకలున్నవి, మరియు అతడు చూడటానికి చాలా-కరుకైన వ్యక్తిలాగా ఉంటాడని, చూడటానికి అట్లున్నాడని నేను ఊహిస్తున్నాను.

19 అయితే మనము...వారందరూ చనిపోలేదు. వారందరు—అందరూ చనిపోలేదు. మీలో ఆదిమ సంఘముయొక్క నైసియ సభ అనుదానిని చదివిన అనేకులకు తెలుసు, నైసియ సభ దినములలో, వారు దానినుండి ఒక సంస్థను తయారుచేసి మరియు ఇతర సంఘములను బ్రద్దలుచేసి, మరియు ఒక్కదానిలోనికి వచ్చునట్లు చేయగోరినప్పుడు, వారు ఆ నైసియ సభను కలిగియున్నప్పుడు, ఎలీషావంటి కరుకైన వ్యక్తులు అరణ్యములోనుండి అక్కడికి వచ్చారు, కేవలం మొక్కలను తింటుండేవారు; గొప్ప కరుకైన మనుష్యులు. కానీ ఆ ప్రముఖులు, కాన్‌స్టెంటైను, మరియు మొదలగువారి క్రిందనున్న అధికారులు, వీరి స్వరమును నిశ్శబ్దపరిచారు. ఎందుకనగా వారు, ప్రవక్తలైయుండి, సరిగ్గా పెండ్లికుమారుని యొక్క గోధుమగింజ భూమిలో పడవలసివచ్చిన విధంగానే, వధువు సంఘముయొక్క గోధుమ గింజ కూడా భూమిలో పడవలసియున్నదని ఎరిగియున్నారు. మరియు అది ఒక వెయ్యి సంవత్సరాలుగా అక్కడే పడియున్నది.

20 ఆ హేతువుచేతనే ఈనాడు వారు పుస్తకాలలో ఇట్లు వ్రాస్తున్నారు, "నిలబడియుండి చిన్న బిడ్డలు హత్యచేయబడుటను, మరియు సింహాలచేత స్త్రీలు చీల్చివేయబడుటను చూస్తూ, మరియు ఆకాశములో కూర్చొని మరియు దాని గురించి ఏమియు మాట్లాడని, ఆ మౌన దేవుడు ఎక్కడా?" వారికి వాక్యము తెలియదు. ఆ గోధుమ గింజ తప్పక భూమిలో పడవలసియున్నది. ఒక నీతిమంతుడైన దేవుడు నిలబడి మరియు తన స్వంత కుమారుడు మరణమౌతుండగా మరియు అతనిపై ఉమ్మివేయబడుతూ, మరియు అతనికి అటువంటివి చేయబడుచుండగా ఎలా చూస్తూ ఉండగలడు? అయితే అది వాక్య ప్రకారంగా ఉన్నది, అది తప్పక జరగవలసియున్నది. మరియు ఈ ఘడియలో కూడా అది ఆ విధంగానే ఉన్నది.

21 ఈ మనుష్యుడు, ఇతడొక గొప్ప మనుష్యుడైయున్నాడు. అతడు తన యెదుట ఒక పాపపూరితమైన తరమును కలిగియున్నాడు. అహాబు రాజైయున్నాడు, అతనికి ముందు అతని తండ్రి దుష్టుడైయున్నాడు. సొలొమోను తరువాత నుండి, కేవలం ఒక దుష్టుడైన రాజు వెంబడి మరొక దుష్టుడైన రాజు వచ్చియున్నారు. మరియు సమరయలో ఇరవై-రెండు సంవత్సరాలు పరిపాలించిన ఈ మనుష్యుడు, అనగా అహాబు, వారందరిలోకల్లా దరిద్రుడు. అతడొక నిజమైన ఆధునికవాది. అతడు మతాన్ని నమ్మినాడు, నిశ్చయంగా. మరియు అతడు ప్రతిదానిని ఆధునిక పద్ధతిలో కలిగియున్నాడు. అతడు తనయొక్క నాలుగు వందల హెబ్రీ ప్రవక్తలను కలిగియున్నాడు, వారందరూ బాగా-విద్యనభ్యసించి మరియు తర్ఫీదు పొందినవారైయున్నారు. దేవుడు అతని కొరకు ఒకరిని పంపించాడు మరియు అతడు దానిని నమ్మలేదు, మరియు అది ఏలీయాయైయున్నాడు.

22 అయితే, ఈ తిష్బీయుడైన ఏలీయా, ఒక అరణ్యవాసియైయున్నాడు. ఒక మెతక మనిషి కాదు; అతడొక కరుకైన వ్యక్తియైయున్నాడు. మరియు ఒక దినమున, దేవుడు ఇక ఎంతమాత్రమూ సహించలేనంతగా ఆహాబు పాపము చేసిన తరువాత, ఆయన అరణ్యములో ఏలీయాతో మాట్లాడినాడు. మరియు ఇదిగో అతడు ఆ దారిగుండా సమరయకు వచ్చుచున్నాడు, నేను తరచుగా ఉదహరించినట్లు; బహుశా అతని తెల్ల మీసాలు గడ్డము ముఖం మీదుగా వ్రేలాడుచుండవచ్చును, అతని బట్టతల ఎండకు మెరుస్తూ ఉండవచ్చును, తీక్షణంగా చూస్తున్న చిన్న కళ్ళతో, అక్కడ తన చేతిలో ఒక కర్రతో, ముఖం మీద చిరునవ్వుతో, నేరుగా ఇశ్రాయేలు రాజు నొద్దకు నడుచుకుంటూ వచ్చి, మరియు ఇట్లన్నాడు, "ఆ...నేను చెప్పే వరకు ఒక్క మంచుబిందువైనా కురవదు."

23 దేవా మాకు అటువంటి పురుషులను దయచేయుము, చూడండి, **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**తో వారేమి చేయుచున్నారో ఎరిగియున్న పురుషులు.

24 ఇప్పుడు, అతడు దీనిని చేయుటకుముందు, దేవుడు అతడిని పిలుచుకున్నాడని మనము కనుగొంటాము. దేవుడు అతనితో మాట్లాడినాడు, మరియు కావున, అతడు దేనిని గూర్చియు భయపడలేదు. అతని వర్తమానము గురించి, అది నెరవేరదేమోనని అతడు భయపడలేదు; అది నెరవేరుతుందని అతడు ఎరిగియున్నాడు! అది ప్రభువుయొక్క మాట ప్రకారంగానే ఉన్నదని అతడు ఎరిగియున్నాడు, మరియు అతడు ఆ ఘడియ కొరకైన దేవుని

ప్రవక్తయైయున్నాడని అతడు ఎరిగియున్నాడు. అందుచేత రాజు అతడి తలను నరికివేస్తాడనేది గాని, అతణ్ణి చెరసాలలో పడవేస్తాడనేది గాని, వారేమి చేస్తారనేది గాని, అది అతనికి ఎటువంటి వ్యత్యాసమును కలిగించలేదు; అతడొక ఆజ్ఞను కలిగియున్నాడు, సరిగ్గా రాజు ముఖము ఎదుటనే **"యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు,"** ను కలిగియున్నాడు. ఎటువంటి ఒక కరుకైన వ్యక్తి కదా! అయితే అతడు దీనిని చేయుటకుముందు, ఈ గొప్ప కరువును ప్రకటించకముందు...

25 ఏలయనగా దేవుడు పాపమును శిక్షించకుండా వదిలిపెట్టడు. శిక్ష తప్పక ఉండవలసియున్నది. ఒక—ఒక శిక్ష లేకుండా చట్టమువలన ఏమి ప్రయోజనం? "ఎర్ర లైటు ఉన్నప్పుడు దాటి వెళ్ళడం చట్టవిరుద్ధం," అని చెప్పి, మరియు దానికి ఎటువంటి జరిమానాగాని, లేదా ఎటువంటి శిక్షగాని లేకపోతే దానివలన ఏమి ప్రయోజనం? అది ఒక చట్టము కానేరదు. కావున పాపమునకు శిక్ష ఉన్నది. మరియు దేవుడు ఒక చట్టమును కలుగజేసినప్పుడు, మరియు ఆ చట్టము—చట్టము ఉల్లంఘించబడినప్పుడు, అప్పుడు దానికి తప్పకుండా ఒక శిక్ష ఉండవలసియున్నది.

26 మరియు ఈ దేశము ఆయనయొక్క చట్టములన్నిటినీ ఉల్లంఘించినది. ఓ, వారు పెద్ద సంఘమును కలిగియున్నారు, వారు ఆలయమును కలిగియున్నారు. వారు అనేకమంది విద్యావంతులైన వ్యక్తులను కలిగియున్నారు. వారు దేశమందంతటా ప్రవక్తలను కలిగియున్నారు, వారి కొరకు పాఠశాలలను కలిగియున్నారు, ఒక యంత్రమువలె వారిని మలచుచున్నారు. మరియు వారు కూడా అనేకమంది ప్రవక్తలను కలిగియున్నారు, వారు—వారు అనేకమంది యాజకులను కలిగియున్నారు, వారు అనేకమంది శాస్త్రులను కలిగియున్నారు, మరియు వారు ఎంతో ఎక్కువగా మతమును కలిగియున్నారు, కానీ వారు దేవుని వాక్యమునకు దూరముగా ఉన్నారు. కావున దేవుడు అసలు వారి శ్రేణులనుండి కాకుండా వెలుపటనుండి ఒక మనిషిని పిలుచుకున్నాడు, మరియు **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** తో అతడిని పంపించాడు.

27 మరియు ఆయన తన స్వంతవారిని గూర్చి ఎలా జాగ్రత్త వహిస్తాడో గమనించండి. ఆయన ఈ ప్రవక్తను వర్తమానముతో పంపడానికిముందు, ఆయన ఇట్లు చెప్పాడు, "ఏలీయా, అక్కడికి వెళ్ళి మరియు రాజైన ఆహాబుతో ఈ సంగతులను చెప్పుము. మరియు ఇప్పుడు, నీవు అట్లు చేసినప్పుడు, వెనువెంటనే అతని యొద్దనుండి నిన్ను నీవు వేరుచేసుకొనుము, ఎందుకనగా ఆ కరువు కాలములో ఉండుటకు నేను నీ కొరకు ఒక స్థలమును ఏర్పాటు చేసియున్నాను. ఏలీయా, నీవు కేవలం నా వాక్యమును ప్రకటించి, నేను నీకు చేయమని చెప్పినదానిని చేస్తే చాలును, నేను నీ గురించి శ్రద్ధ వహించబోవుచున్నాను."

28 ఇప్పుడు, ఈ రాత్రి నేను, ఏలీయాయొక్క ఈ గొప్ప పరిచర్యను మరియు ఏలీయాయొక్క కాలమును, మనము ఇప్పుడున్న ఘడియతో పోల్చబోవుచున్నాను. అది ఒక పరిపూర్ణమైన సాదృశ్యమైయున్నదని నేను నమ్ముచున్నాను. నేను దేశముల గురించి ఆలోచిస్తున్నాను...వెనుకకు వెళ్ళడానికి నాకు...మనకు సమయముంటే బాగుండును, కానీ ప్రార్థనా వరుసలో చాలా ఎక్కువ సమయమును వెచ్చించాలని నేను కోరుచున్నాను.

29 అయితే మనము వెనుకకు వెళ్ళి చూడగలిగితే, దేని ఆధారంగాయైతే మనము ఈ అమెరికాను స్వాధీనం చేసుకున్నామో అదే ఆధారంగా ఇశ్రాయేలు పాలస్తీనాను స్వాధీనం చేసుకున్నది. మనము ఈ అమెరికాలోనికి వచ్చి, మరియు ఆక్రమించుకున్నవారైనట్టి ఇండియన్లను వెనుకకు తరిమివేశాము, మరియు ఈ దేశాన్ని స్వాధీనము చేసుకున్నాము. మరియు ఆ విధంగానే ఇశ్రాయేలీయులు, దేవుని క్రింద, యెహోషువా నాయకత్వము క్రింద పాలస్తీనాలోనికి వచ్చారు, మరియు ఆక్రమించుకున్నవారిని తరిమివేసి మరియు దేశమును స్వాధీనము చేసుకున్నారు.

30 మరియు వారియొక్క ప్రప్రథమ రాజులు బలిష్టులైనవారైయున్నారు: దావీదు, సొలొమోను, మరియు మొదలైన గొప్పవారు. మనయొక్క ప్రప్రథమ అధ్యక్షులు గొప్పవారైయున్నారు: వాషింగ్టన్, లింకన్, మరియు మొదలగువారు. పిదప చివరకు అధ్యక్షులు లేదా రాజులు రానురాను అన్నివేళలా కుళ్ళిపోవడం జరిగినది, మరియు తుదకు వారు ఈ ఆహాబును పొందుకున్నారు. మన దినమునకు, సరియైన పోలికగా ఉన్నది. మరియు ప్రజలు ఎంత ఆధునికంగా మారిపోయారంటే వారు ప్రభువుయొక్క సత్యవాక్యమును వినుటకు ఇష్టపడలేదు.

31 మరియు అటువంటి ఆధునిక ప్రజలకు, దేవునియొక్క నిజ సేవకుడు చెప్పేది, వారికి ఎలా ఉంటుందో మీరు ఊహించగలరు. “ఎందుకు, అతడు వెఱ్ఱివాడు, అతడు మతి తప్పినవాడు. అటువంటిదేదియు ఉండజాలదు.” వారు మతభక్తిగలవారు, ఎంతో మతభక్తిగలవారు. వారు యధార్థవంతులైన వ్యక్తులను కలిగియున్నారు, వారు యధార్థవంతులైన ప్రజలను కలిగియున్నారు. వారెంతో మతభక్తి గలవారైయున్నారు.

32 కావున కేవలం ఒక సాధారణ వేదపాండిత్యము కంటే ఎక్కువైనది అవసరమవుతుందని, ఎటువంటి——ఎటువంటి సాధారణ వర్తమానము కంటెను ఎక్కువైనది అవసరమవుతుందని, వారియొక్క రాతి గుండెలను బ్రద్దలు చేయుటకు కేవలం వాక్యమును బోధించుటకు మించినది అవసరమౌతుందని అతడు ఎరిగియున్నాడు. ఆ ప్రజల మీదికి ఆ తీర్పును పంపడానికి, **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** అనునది అవసరమైనదని అతడు ఎరిగియున్నాడు. కావున అతడు **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** తో వెళ్ళినప్పుడు (మరది యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడే అయ్యున్నది.), దానిని తిరస్కరించుట, తీర్పేయని అతడు ఎరిగియున్నాడు. మన దినములో కూడా, దానిని మనము చూస్తున్నాము. ఏ దినములోనైనా మనము దానిని చూస్తాము. మీరు కనికరపు గీతను దాటినప్పుడు తీర్పు తప్ప ఇంకేమియు మిగిలిలేదు.

33 ఇప్పుడు, నేను అక్కడున్న ఆ సాదృశ్యమును, ఆ ఏలీయాను, నేటి సంఘముతో, ఈనాడు ఉన్న సంఘముతో పోల్చబోవుచున్నాను. సరిగ్గా తీర్పునకు ముందు, అతడు ఈ వర్తమానమును పొందుకున్నాడు. ఏలీయా, భౌతికంగా, అతనియొక్క భౌతిక ఆహార విషయంలో శ్రద్ధ వహించబడినవాడై, అతడు సాదృశ్యముగా ఉన్నాడు, ఎందుకనగా దేవునియొక్క వాక్యప్రకారంగా, మూడున్నర సంవత్సరముల వరకు, లేదా ఏలీయా దానిని పలికేవరకు ఇప్పుడు వర్షము కురవబోవడంలేదు. “ఏలీయా, ఏ సమయమున అని నీవు చెప్తావో, అప్పుడే అది రాబోవుచున్నది.” కావున అతడు రాజు యెదుటకు

నడిచివెళ్ళి, మరియు ఇట్లు చెప్పాడు, “నేను పలికేవరకు కనీసం మంచైనా కురువదు.” అది ఒక——ఒక పెద్ద విషయమైయున్నది, కాదా? అది నిజంగా ఒక వర్తమానమైయున్నది!

34 మరియు మనము ఇప్పుడు దానిని ఈనాడు ఉన్నట్టి ఆత్మసంబంధమైన కరువుతో పోల్చబోవుచున్నాము. ఇప్పుడు, మనందరికి తెలుసు, ఈనాడు దేశములో గొప్ప ఆత్మసంబంధమైన కరువు ఉన్నదని మనమందరమూ బాగుగా ఎరిగియున్నాము, ఆత్మసంబధముగా మాట్లాడుచున్నాను. మరియు సరిగ్గా క్రీస్తుయొక్క రెండవ రాకడకు ముందు అట్లుంటుందని, ప్రవక్తల ద్వారా ముందుగా చెప్పబడినదని, మీకు తెలుసా? ఇట్లు చెప్పబడినది, “దేశములో క్షామము కలుగును, మరియు అది అన్నపానములు లేకపోవుటచేత కలుగు క్షామముకాక, యెహోవా మాటను వినకపోవుటవలన కలుగు క్షామముగా ఉండును.” మరియు ఆ దినము ఇప్పుడే, “దేవునియొక్క సత్యవాక్యమును వినుట.” ఇప్పుడు, ఇది ప్రకృతి సంబంధమైన కరువును ఆత్మ సంబంధమైన కరువుతో పోల్చుచున్నది.

35 సంఘములోని అబద్ధ బోధకులు మరియు ఆధునికవాదుల వలన వచ్చిన, పాపము మరియు అవిశ్వాసము, ఈ స్థలమును రాబోవుచున్న, రాబోవుచున్న ఈ తీర్పునొద్దకు తీసికొనివచ్చినది. పిదప వారు దేవునియొక్క వాక్యమునుండి మరియు ఆయనయొక్క ప్రవక్తనుండి, వాక్యముయొక్క ఆధునిక వేదాంత సంబంధమైన విషయాల వైపునకు తిరిగారు.

36 మీరు గనుక ఇక్కడ గమనించినట్లైతే, సరిగ్గా ఆ సమయములోనే దేవుడు ఎల్లపుడూ ఒకదానిని లేపుతాడు. ఎందుకనగా, ఆయన, ఎల్లప్పుడు, ఆయన మొదటిగా దానిని ప్రజలకు తెలియజేయకుండా ఆయన దేనిని చేయడు, మరియు ఆయన ఎల్లప్పుడూ దానిని తన దాసుల ద్వారా బయలుపరుస్తాడు.

37 ఇప్పుడు, అయితే ఎలీయా, ఈ సమయములో, అతడు వెళ్ళడానికి దేవుడు ఏర్పాటుచేసిన ఒక రహస్య స్థలమును కలిగియున్నాడు. మనము ప్రార్థనా వరుసను కలిగియుండుటకుముందు ఇప్పుడు మనము దానినే చూడగోరుచున్నాము. దేవుడే స్వయంగా ఏర్పాటుచేసిన రహస్య స్థలము ఒకటి ఏలీయాకు ఉన్నది. ఇప్పుడు, సంఘము ఎన్నడూ దానిని అతని కొరకు ఏర్పాటు చేయలేదు, రాజు ఎన్నడూ దానిని అతని కొరకు ఏర్పాటు చేయలేదు, తనకుతానే అతడు ఏర్పాటు చేసుకోలేదు, కానీ ఆ కరువు కాలమంతయు పోషింపబడటానికి దేవుడే ఏలీయా కొరకు ఒక రహస్య స్థలమును ఏర్పాటు చేసాడు, అక్కడ దినదినము అతనికి ఆహారము సమకూర్చబడినది. రేపు ఏమి జరుగబోవుచున్నదని అతడు ఆలోచించనవసరంలేదు లేదా సరుకు అయిపోతే ఎలా అని అతడు ఆలోచించనవసరంలేదు. దేవుడు ఇట్లు చెప్పాడు, “నేను కాకోలములకు ఆజ్ఞాపించితిని మరియు అవి నిన్ను పోషించును.” ఎటువంటి ఒక అద్భుతమైన విషయము కదా, క్రీస్తులో మన రహస్య స్థలమునకు అది ఒక సాదృశ్యమైయున్నది.

38 సార్వత్రిక సంఘ సమైఖ్య మరియు ఈ దినమున కొనసాగుచున్నవన్నియు, ఇట్లు చెప్పుచున్నవి, “అద్భుతములు జరిగే దినములు గతించిపోయినవి.” దేవునియొక్క గొప్ప శక్తులు సంఘములలోనుండి బయటకు తీసివేయబడినవి.

వారు, "మ్రోగెడు కంచును గణగణలాడు తాళమును," గాక మరిదేనిని కలిగిలేనివారిగా కనబడుచున్నారు. అది వాస్తవమని మనకు తెలుసు. "పైకి భక్తి గలవారివలె ఉండియు, దాని శక్తిని ఆశ్రయించనివారునై యుందురు."

39 ఎడ్లబండ్లతో సరిగ్గా దావీదు చేసినది అదేయైయున్నదని, ఈ ఉదయము చూసాము, వాక్యమునకు దూరంగా వెళ్ళిపోయాడు. వాక్యము వారి యెదుట ఉంచబడి మరియు వారికి ఇవ్వబడినప్పుడు, వారు దానిని వద్దనుకున్నారు; అందువలన, వారు దానినుండి దూరంగా వెళ్ళిపోయారు.

40 ఏలీయా దినములలో ఈ ప్రజలు దానినే చేశారు, వాక్యమునకు దూరంగా వెళ్ళిపోయారు. వారు వాక్యమును కలిగియున్నారని వారు అనుకున్నారు, కానీ వారు దానిని కలిగిలేరు.

41 కావున గమనించండి, పిదప, ఆ-‐-ఆయన అవిశ్వాసిని శిక్షించబోయే సమయంలో, ఆయన విశ్వాసికి ఒక మార్గమును కలుగజేశాడు. ప్రతిసారి ఆయన చేసేది అదేయైయున్నది. ఆయన నీటి ద్వారా ప్రపంచమును నాశనము చేయబోవుచున్న దినములలో, ఆయన నోవహు కొరకు ఒక తప్పించుకొను మార్గమును కలుగజేశాడు. ఆయన ఐగుప్తును ముంచివేయబోవుచున్న దినములలో, తన ప్రజలు సముద్రమును దాటివెళ్ళుటకై ఆయన ఒక తప్పించుకొను మార్గమును కలుగజేశాడు. దేవుడు ఏ విధంగా తన మార్గమును కలుగజేస్తాడు కదా! మరియు మార్గమనేదే లేనప్పుడు, ఆయనే ఆ మార్గమైయున్నాడు. ఆయనే ఆ మార్గమైయున్నాడు!

42 ఇప్పుడు మనము-‐-చరిత్ర ఎన్నడూ ఎరుగనటువంటి ఒక గొప్ప ఘడియను మనము ఎదుర్కొనుచున్నామని మనము గ్రహిస్తున్నాము. మనము భయపడాల్సింది, ప్రకాశవంతముగా మెరుస్తున్న ఒక క్షిపణికి ముందున్నట్టి, ఆ ప్రేలుడు పదార్థానికి కాదు. మనము భయపడవలసింది సంఘములకైయున్నది. మనము జీవిస్తున్న ఘడియను మనము గమనించుకోవలసియున్నాము.

43 ఇప్పుడు గమనించండి, అయితే దాని నుండి తప్పించుకొనుటకు దేవుడు ఏలీయాకు ఒక మార్గమును కలుగజేశాడు. మరియు ఇప్పుడు దానిని, ఆ రానైయున్న ఉగ్రతను మరియు ఆ సంగతులను తప్పించుకొనుటకు నమ్ముచున్నట్టి తన పిల్లలకు ఆయన ఒక మార్గమును కలుగజేశాడు.

44 ఎందుకనగా, దేవుడు ఆ ప్రజలకు తీర్పు తీర్చి మరియు వారిని శిక్షించి, మరియు సొదొమ గొమొఱ్ఱాలను ముంచివేసి, మరియు కపెర్నహోమును నడిసముద్రములో ముంచివేసి, మరియు ఆ తరములను, మరియు సొదొమ గొమొఱ్ఱాలను ఖండించి, మరియు పిదప మనకు అదే కార్యమును చేయుటకు అనుమతించి మరియు అలాగే వదిలేస్తే దేవుడు న్యాయవంతుడైయ్యుండలేడు. వారెంత నిశ్చయంగా తీర్పుకు గురయ్యారో మనమును అంతే నిశ్చయంగా తీర్పుకు గురైయున్నాము. ఇప్పుడు మనము దీనిని గమనిస్తాము-‐-

45 ఆ దినపు ఆధునిక సరళియైయున్న, ఈ సంగతులు వచ్చినప్పుడు, ఆ శక్తులను ఎదుర్కొనుటకు ఆ దినమున దేవుడు ఒక మనిషిని లేవనెత్తాడు, లేదా, ఒక మనిషిని లేపాడు, మరియు వారు దానిని వినలేదు. అతడు వెఱ్ఱివాడని, అతడు మతిస్థిమితం కోల్పోయాడని, అతడు కేవలం ఒక మూఢుడని,

అరణ్యము నుండి వచ్చిన బుద్ధిలేనివాడని, పొదలలో ఉండుట వలన–పిచ్చిపట్టిందని వారనుకున్నారు. కానీ, అయినప్పటికినీ, అతడు యెహోవా వాక్కును కలిగియున్నాడు.

46 "వాక్యము ఏమి చెప్తుందో అదే దాని భావము కాదు," అని ఈనాడు వారంటారు. "ఓ, సరి, బైబిలు ఒక చరిత్ర పుస్తకమైయున్నది." మీరు దీనిని చూసే ఉంటారని నేను అనుకొనుచున్నాను, అదేమిటనగా, ఇప్పుడు వారు ఇట్లు చెప్పుచున్నారు, "హవ్వ యాపిల్ పండును తినలేదు, ఆమె ఒక..." ఏమిటది? వారు ఇప్పుడు..."అది ఒక నేరేడు పండు," అని చెప్పుచున్నారని నేను నమ్ముచున్నాను. "అది ఒక నేరేడు పండుయైయున్నది." మరియు పిదప, ఇట్లంటారు, "మోషే ఎన్నడూ ఆ ప్రజలను ఎర్రసముద్రము గుండా తీసికొనిరాలేదు. అది ఆ సముద్రమునకు ఆవలి వైపున ఉన్న, రెల్లుమొక్కల కుప్పయైయున్నది, మరియు అతడు ఒక సముద్రమువలెనున్న రెల్లుమొక్కల గుండా వెళ్ళాడు." అలాగైతే ఆ నీరు, నీ–రు, ఏ విధంగా రెండువైపులా గోడలుగా నిలిచి, వారు ఎండిన నేలమీద వెళ్ళారు? ఓ, అటువంటి బుద్ధిహీనత! అయితే, మీరు చూడండి, అటువంటి ఒక దినమును బట్టియే దేవుని ఉగ్రత ప్రజల మీదకు తీసుకురాబడుతుంది. అది దానిని చేస్తుంది.

47 ఇటువంటివి——ఏమియు లేవని వారంటారు...కనీసం సంఘమునకు వెళ్ళే ప్రజలు కూడా అద్భుతాలను నమ్మరు. "నేను నీకు వెయ్యి డాలర్లు ఇస్తాను," వారు ఇట్లన్నారు, "నాకు ఒక అద్భుతాన్ని చూపించు. నాకొక అద్భుతాన్ని చూపించు!" మంచిది, వారి ఎదుట పదివేల కార్యములు చేయబడినను వారు దానిని చూడలేరు. ఎందుకు, వారు, వారు దానిని ఎన్నడూ చూడరు.

మీరు ఇట్లనవచ్చును, "అది అసాధ్యం." ఓ, కాదు, అది అసాధ్యం కాదు.

48 ఒకసారి ఏలీయా దోతానులో ఉన్నాడు, మరియు సిరియా సైన్యము అతని పట్టుకొనుటకు వచ్చి మరియు పట్టణమును చుట్టుముట్టినది, ఎందుకంటే ఆ——ఆ దేశముయొక్క బలము, అక్కడే, ఆ దీర్ఘదర్శిలోనే ఉన్నదని వారికి తెలిసినది. ఏమిటీ, ఆ రాజు...ఆ మనుష్యులలో ఒకడు సిరియా రాజుతో చెప్పాడు, ఇట్లన్నాడు, "ఏమిటీ, మీకు తెలుసా, తిష్బీయుడైన, ఏలీయా అను ప్రవక్త, మీరు మీ రహస్య గదిలో మాట్లాడుకునేదానిని ఇశ్రాయేలుయొక్క రాజుకు చెప్తాడు."

49 ఇట్లన్నాడు, "వెళ్ళి ఆ వ్యక్తిని పట్టుకొని రండి! మనకు ఆటంకముగా ఉన్నది అతడే." మరియు సిరియా సైన్యమంతయు మెల్లగా దోతానును చుట్టుముట్టారు. వారు దాని చుట్టూరా ఉన్నారు.

50 మరియు గేహాజీ, ఆ——ఆ ప్రవక్తయొక్క దాసుడు, లేచి, మరియు అతడు ఇట్లన్నాడు, "ఓ, నా తండ్రీ, సైన్యమంతా ఇక్కడ మన చుట్టూ ఉన్నారు. మనము పూర్తిగా చుట్టుముట్టబడ్డాము."

51 అతడు ఇట్లు చెప్పాడు, "దేనికీ, మన పక్షమున ఉన్నవారు, వారితోనున్నవారికంటే అధికులైయున్నారు." చూశారా?

మరియు గెహాజీ చుట్టూ చూసి, ఇట్లన్నాడు, "నాకెవ్వరూ కనబడటం లేదే."

52 అతడు ఇట్లన్నాడు, “ప్రభువైన దేవా, ఆ అబ్బాయి కండ్లు తెరువుము.” మరియు అతని కండ్లు తెరువబడినవి, మరియు కొండలన్నియు దూతలతోను రథములతోను నిండియున్నవి, అదృశ్యమైన సైన్యము.

53 ఏలీయా నేరుగా అక్కడికి నడిచివెళ్ళి, మరియు, “అతడు వారిని అంధత్వముతో మొత్తెనని” బైబిలు గ్రంథము చెప్పినది. అతడు వారి దగ్గరకు నడిచి వెళ్ళాడు; వారు అతని పట్ల గ్రుడ్డివారైయున్నారు. బయటకు వెళ్ళి మరియు ఇట్లన్నాడు, “మీరు ఏలీయా కొరకు వెదకుచున్నారా?”

అతడు ఇట్లు ప్రత్యుత్తరమిచ్చాడు, “అవును, మేమతని కొరకు వెదకుచున్నాము.”

54 అందుకతడు “రండి, సరిగ్గా అతడెక్కడ ఉన్నాడో మీకు చెప్తాను,” అని అన్నాడు, మరియు నేరుగా పొంచియున్న సైన్యము వద్దకు వారిని నడిపించాడు, ఆ సైన్యము నేరుగా బయటకు నడిచివచ్చి వారిని పట్టుకున్న చోటుకు నడిపించాడు.

55 ఇప్పుడు, బైబిలు గ్రంథము ఇట్లు చెప్పినది, “అతడు వారిని అంధత్వముతో మొత్తాడు.” అది దానిని స్థిరపరుస్తుంది. మరియు ఈనాడు ప్రజలు ఎంతగా ఆత్మసంబంధమైన గ్రుడ్డితనముతో ఉన్నారంటే, ప్రభువైన దేవుడే ప్రజల మధ్యకు దిగివచ్చి మరియు దేనిని చేసినాగాని, ఆయన వాగ్దానము చేసినట్టి కార్యములను చేసినాగాని, వారు ఇంకనూ దానిని చూడలేని స్థితిలో ఉన్నారు. వారు ఆత్మ సంబంధముగా గ్రుడ్డివారైయున్నారు; దేవుడిని ఎరుగకయున్నారు, ఆయనయొక్క గొప్ప శక్తిని ఎరుగకయున్నారు. ఇప్పుడు, ఏలీయాయొక్క దినములలో వారు దానిని చేసారని మనము గమనిస్తాము, మరియు వారు ఈనాడు కూడా ఇంకను దానిని చేయుచున్నారు. దేవుడు వారిని అంధత్వముతో మొత్తుతాడు. ఈనాడు వారు, ఇట్లంటారు, “ఎటువంటి అద్భుతములు లేవు, అటువంటిదేదియు లేదు, ఇదంతా ఉద్రేకమైయున్నది.”

56 మరియు ఏలీయాను గూర్చి వారు అట్లే అన్నారు, ఎందుకనగా అతడు తీసుకొనిపోబడినప్పుడు మరి యౌవనస్తుడైన ఎలీషా అతని స్థానాన్ని తీసుకున్నాడు, యవ్వనములోనే, బోడితల వచ్చినది, ఆ పిల్లలు అతని వెంట పరుగెత్తి ఇట్లన్నారు, “ముసలివాడైన బోడివాడా, ఏలీయాతో నీవెందుకు పైకి వెళ్ళలేదు?” చూడండి, అనేకమైన కార్యములు జరిగించబడిన తరువాత కూడా, ఆ ప్రజలు, ఆరంభంలోనే అసలు దానిని నమ్మనేలేదు. మరియు ఈ గొప్ప దైవజనుడు ఒక అగ్ని రథములో పరలోకమునకు ఆరోహణమయ్యాడు, మరియు అయినప్పటికినీ ప్రజలు దానిని నమ్మలేదు. మరియు తమ పిల్లలను ఈ మనుష్యుని వెంబడి పోనిచ్చి మరియు ఈ విధంగా అనుటకు అనుమతించారు, “ముసలివాడవైన బోడివాడా, నీవెందుకు పైకి వెళ్ళలేదు?” చూశారా? మరియు అప్పుడు ఆ ప్రవక్త ఆ పిల్లలను శపించాడు, మరియు ఒక ఆడ ఎలుగుబంటి వచ్చి వారిలో నలభై-రెండు మంది పిల్లలను చంపివేసినది.

57 ఇప్పుడు గమనించండి. అప్పటివలెనే, ఈనాడు, వారు వాక్యమునకు తమ స్వంత అనువాదమును ఇచ్చుకుంటున్నారు. ఇప్పుడు, వారు దానిని చేయగోరినట్లైతే, అది వారి ఇష్టం, అయితే వారు మనము దానిని నమ్మునట్లు

చేయుటకు ప్రయత్నిస్తారు. బైబిలు గ్రంథము దానిని చెప్పినది, “దేవునియొక్క ఈ వాక్యమునకు ఎటువంటి వ్యక్తిగత అనువాదము అవసరంలేదు.” దేవుడే తన స్వంత అనువాదమును ఇస్తాడు. దేవుడు తన వాక్యమును నిర్ధారిస్తాడు, మరియు అదే దానియొక్క అనువాదము. నేను చాలాసార్లు చెప్పినట్లుగా, ఆరంభంలో ఆయన, “వెలుగు కలుగును గాక,” అని పలికాడు మరియు వెలుగు కలిగినది. అది అనువదించబడవలసిన అవసరంలేదు; అది జరిగినది. “ఒక కన్యక గర్భవతియగును,” అని ఆయన పలికాడు, ఆమె గర్భవతియైనది. ఆయన “తన ఆత్మను కుమ్మరిస్తాడని” చెప్పాడు ఆయన కుమ్మరించాడు. మరియు, “అంత్య దినములలో” ఆయన చేయు కార్యముల గురించి ఆయన చెప్పాడు, మరియు ఆయన వాటిని చేయుచున్నాడు! దానికి ఎటువంటి అనువాదము అవసరంలేదు; దేవుడే తన స్వంత అనువాదమును చేయుచున్నాడు. బుద్ధిలేనివాడు ఏమి అన్నా లెక్కలేదు, అది దేవుడిని కొంచెమైనా ఆపదు.

58 యేసు భూమి మీద ఉన్నప్పుడు, ఆయన కూడా నేడు మనకు ఎదురవుతున్నంత అవిశ్వాసముతోనే వ్యవహరించాల్సివచ్చినది, మరియు బహుశా ఇంకా ఎక్కువే ఉండవచ్చును. కానీ అది ఆయనను ఆపలేదు; ఆయన నేరుగా ప్రదర్శిస్తూ మరియు తన విధిని నిర్వహిస్తూ వెళ్ళాడు, మరియు ఆయన చేసిన ప్రతిదానిని దేవుడు నిర్ధారిస్తూ ఉన్నాడు. ఆయన ఇట్లన్నాడు, “నేను నాకు నేనుగా లేను. నా తండ్రి మరియు నేను ఒక్కటైయున్నాము; ఆయన నాలో నివసించుచున్నాడు. ఆ క్రియలను చేయువాడను నేను కాదు, అది నాయందు నివసించుచున్న తండ్రియే. మరియు నేను ఆయన క్రియలు చేయనియెడల, అప్పుడు నన్ను నమ్మకండి; అయితే నేను ఆ క్రియలను చేస్తున్నయెడల మరి అయిననూ మీరు నన్ను నమ్మలేకపోతే, ఆ క్రియలను నమ్మండి.” చూశారా? ఇంకో మాటలో చెప్పాలంటే, వారు...“లేఖనములను పరిశోధించుడి,” అని ఆయన అన్నాడు, “ఏలయనగా లేఖనములను తెలుసుకొనుట ద్వారా, మరి వాటియందే మీకు నిత్యజీవముగలదని మీరు తలంచుచున్నారు. మరి ఆ లేఖనములు, స్వయంగా అవే, నన్నుగూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి.” ఆమేన్! ఎటువంటి ఒక ప్రకటన! “అవియే, ఆ లేఖనములే, నేనెవరన్నది మీకు చెప్పుచున్నవి,” అని యేసు అన్నాడు.

59 మరియు లేఖనములే మనము జీవిస్తున్న ఘడియ గురించి మీకు తెలియజేయుచున్నవి. మరియు జరిగించబడుటను మీరు చూసిన విషయాలు, అది దేవుడు తానే తన ప్రజల మధ్యన ఉండుటయైయున్నది. దేవుడు తప్ప మరేదియు చనిపోయినదానిని లేపలేదు. ఆయన తప్ప ఆయన ఇప్పుడు చేయుచున్న క్రియలను మరేదియు చేయలేదు. ఏలయనగా బైబిలు ఇట్లు చెప్పినది, “ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాడు.”

60 ఇప్పుడు, అప్పుడున్నట్టి ప్రజలయొక్క ఆధునిక సరళిని మనము చూస్తాము, “ఓ, ఆ రోజులు గతించిపోయినవి, అద్భుతములు అనునట్టిది ఏదియు లేదు. ఆ ప్రజలు పూర్తిగా భావోద్వేగముతో నిండిపోయారు.”

61 ప్రవక్త, ఆ ఏలీయా, వారికి మరియు వారియొక్క వేదపండితులకు వ్యతిరేకంగా కేకలు వేయుటను వినండి. గమనించండి, గమనించండి, అతడు

తానే దేవుడన్నట్లుగా మాట్లాడాడు. ఏలీయా తానే దేవుడన్నట్లుగా మాట్లాడాడు, "నేను పలికే వరకు ఆకాశము నుండి మంచు పడదు." ఆమేన్! అవును, అయ్యా.

62 ఆ ప్రవక్త ఎంతసేపు దేవుని సన్నిధిలో ఉన్నాడంటే, పాత నిబంధనలోని ప్రవక్తలు, లేదా ఏ కాలపువారైనాసరే, వారే వాక్యమయ్యేంతగా వారు దేవుని సన్నిధిలో జీవించారు, వారియొక్క వర్తమానమే వాక్యమైయున్నది. మరియు, గుర్తుంచుకోండి, అతడు ఇట్లన్నాడు, "**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు.**" మరియు ఆ వ్యక్తులు దేవుని యొద్దనుండి ఆ వర్తమానములను కలిగియున్నప్పుడు, మరియు వారెంతగా చుట్టివేయబడ్డారంటే వారి స్వంత తలంపులు...బహుశా అది వారి తలంపులకు వ్యతిరేకముగా ఉండవచ్చును, వారు—వారు దానిని సరిగ్గా చూడలేకపోయి ఉండవచ్చును. కానీ వారు దేవుని వాక్యమును పలుకుచున్నారు, **"యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు."**

63 "నేను దానిని పలికే వరకు వర్షము పడదు." ఓ, ఎటువంటి ఒక ప్రకటన కదా! అతడు దేవుని సన్నిధిలో ఉండియున్నాడు మరియు ఎంతో సంపూర్ణముగా ఋజువుచేయబడ్డాడు. మరియు, గుర్తుంచుకోండి, అది ఆమోసు 3:7 ప్రకారంగాను ఉన్నది, "ప్రభువైన యెహోవా మొదటిగా తన సేవకులైన ప్రవక్తలకు బయలుపరచకుండ ఏమియు చేయడు." ఇట్లన్నాడు, "ఇక ఏ వర్షము కురవదు!" అతడు మొదట...

64 వారతణ్ణి చూసి నవ్వారు, అతడు పిచ్చివాడు, "ఆ మూఢుడు!" అని వారనుకున్నారు. అయితే, చూడండి, వర్షం కురవబోవడంలేదని **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** ను అతడు కలిగియున్నాడు. మరియు, దేవుడు, ఆయన దానిని చేయుటకు ముందు, ఆయన తన సేవకుడైన ఏలీయాకు దానిని బయలుపరిచాడు. మరియు అతడు నిర్ధారించబడి, ఋజువు చేయబడిన ఒక ప్రవక్తయైయున్నాడు, కావున ప్రజలు పశ్చాత్తాపపడి యుండాల్సింది. కానీ, దానికి బదులు, వారు అతణ్ణి చూసి నవ్వారు, ఇట్లన్నారు, "ఓ, మాకు చాలా వర్షం కురిసినది! బావులన్నీ నిండుగా ఉన్నాయి. నదులు బాగానే ప్రవహిస్తున్నాయి."

65 బైబిలు గ్రంథము చెప్పినది, "మూడున్నర సంవత్సరములు కనీసం మంచైనను కురువలేదు." ప్రతీచోటా, వాగులు మరియు కాలువలు అన్నియు ఎండిపోయినవి. అది ఆ మనుష్యుడు కాదు, అది దేవుడే ఆ మనుష్యుని ద్వారా మాట్లాడుటయైయున్నది. అది "**నేను**" అనునదైయున్నది. ఎల్లప్పుడూ మనకు అది తెలియును. కాబట్టి అతడు...

66 ఒక మనిషి, దేవునిచేత పంపబడి, దేవునిచేత అభిషేకించబడి, ఒక నిజమైన **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** తో వచ్చినప్పుడు, ఆ వర్తమానము మరియు ఆ వర్తమానికుడు ఒక్కటే అని మనము కనుగొంటాము. ఎందుకనగా అతడు వాక్యము వెంబడి వాక్యము, **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** కు ప్రాతినిధ్యం వహించడానికి పంపబడ్డాడు, కావున అతడు మరియు అతని వర్తమానము ఒక్కటే.

67 సంఘశాఖ నడిపింపు క్రింద ఉన్నటువంటి సంఘశాఖకు చెందిన ఒక వ్యక్తి, అతడు మరియు అతని సంఘము "ఒక్కటే." ఏదో ఒక సంఘశాఖచేత తయారు

చేయబడిన, వేదపాండిత్యము క్రిందనున్న ఒక వేదపండితుడు, అతడు మరియు అతని వర్తమానము ఒక్కటే; వేదపాండిత్య సంఘము, ఒక వేదపండితుడు ఒక్కటే. అది వాస్తవము.

68 పిదప **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** తో ఒక మనుష్యుడు వచ్చినప్పుడు, అతడు మరియు ఆ వర్తమానము ఒక్కటే. మరియు ఏలీయా **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** తో వచ్చినప్పుడు, అతడు మరియు అతని వర్తమానము ఒక్కటైపోయారు. సరిగ్గా యేసు వలెనున్నది, ఆయన వచ్చినప్పుడు, ఆయన వాక్యమైయున్నాడు, పరిశుద్ధ యోహాను 1. కావున అన్నివేళలా, దేవుని వాక్యము మరియు ఆ కాలపు వర్తమానికుడు ఒక్కటేయైయున్నారు. అది నిజము.

69 యేసు ప్రవచింపబడిన వాక్యమైయున్నాడు. ప్రవక్తలు ఏమి జరుగునని చెప్పారో ఆయన అదేయైయున్నాడు, "కన్యక గర్భవతియై ఈ కుమారుని కనును." ఆ వెనుక ఆదిలో, దేవుడు వారితో చెప్పాడు, ఇట్లన్నాడు, "స్త్రీ సంతానము సర్పముయొక్క తలను చితుకగొట్టును, మరియు అది ఆమె మడిమపైన కొట్టును." ఈ ప్రవచనములన్నీ ఇవ్వబడియున్నవి. దావీదు కేక వేశాడు, కాలములగుండా ఆ మిగతా ప్రవక్తలందరూ, ఆయన గూర్చి మాట్లాడియున్నారు. ఆయన ఆ వాక్యము ప్రత్యక్షపరచబడుటయై యున్నాడు! హల్లెలూయా!

70 ఇప్పుడు నేనేమి చెప్పుటకు ప్రయత్నిస్తున్నానో మీరు చూస్తున్నారా? ఈ ఉదయం నేను మీతో ఎంతో తేటగా మాట్లాడాను. సజీవమైన సంఘములో, అనగా వధువులో, సజీవ దేవునియొక్క అధికారమును మీరు చూడటంలేదా? రోగులు స్వస్థపరచబడ్డారు, చనిపోయినవారు తిరిగి లేపబడ్డారు, కుంటివారు నడుచుచున్నారు, గ్రుడ్డివారు చూస్తున్నారు, సువార్త దానియొక్క శక్తిలో ముందుకు వెళ్ళుచున్నది, ఏలయనగా వర్తమానము మరియు వర్తమానికుడు ఒక్కటేయైయున్నారు. వాక్యము సంఘములో ఉన్నది, ఆ వ్యక్తిలో ఉన్నది.

71 **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** తో అతడు అక్కడికి నడిచివెళ్ళి, మరియు, "వర్షము కురువదు" అని చెప్పినప్పుడు దేవునియొక్క వాక్యము ఏలీయాలో ఉన్నది. అది ఏలీయా కాదు; అది ఏలీయాలోనున్న దేవుడైయున్నాడు.

72 నేను అనేకసార్లు చెప్పాను, క్రిస్టియన్ సైన్సుకు చెందిన ఒక స్త్రీ ఒకసారి నాతో చెప్పినట్లుగా ఉన్నది. నేను దాని గురించి చాలా సార్లు చెప్పాను. ఆమె ఇట్లన్నది, "మిస్టర్. బ్రెన్హామ్, నీవు యేసును చాలా ఎక్కువగా పొగుడుతున్నావు."

అందుకు నేను ఇట్లన్నాను, "ఆ ఒక్క విషయానికే నేను జవాబు చెప్పవలసియుంటుందని నేను ఆశిస్తున్నాను."

మరియు ఆమె ఇట్లన్నది, "నీవు ఆయనను దైవముగా చేయుటకు ప్రయత్నిస్తున్నావు."

నేను ఇట్లన్నాను, "ఆయన దైవమేయై యున్నాడు."

73 ఇట్లన్నది, "ఓ, ఆయన ఒక ప్రవక్తయైయున్నాడు, ఆయన ఒక మంచి వ్యక్తియైయున్నాడు, కానీ ఆయన దైవము కాదు."

74 మరియు నేను ఇట్లడిగాను, "మంచిది, ఆయన కాదని చెప్పుచున్న ఒక్క లేఖనమునైనా నాకు చూపించు."

75 అందుకామె ఇట్లన్నది, "పరిశుద్ధ యోహాను గ్రంథంలో, ఆయన లాజరుయొక్క సమాధినొద్దకు వెళ్ళినప్పుడు ఆయన 'ఏడ్చెను' అని అది చెప్పుచున్నది."

76 "సరి," నేను ఇట్లన్నాను, "నిశ్చయంగా, ఆయన ఏడ్చాడు. ఆయన మానవుడు మరియు దేవుడు రెండూ అయ్యున్నాడు. ఏడ్చుచు, ఆయన ఒక మానవుడైయున్నాడు; కానీ మృతులను లేపుటకు ఆయన దేవుడైయ్యుండవలసియున్నది." అవును. నేనిట్లన్నాను, "ఆకలిగొనుచు, ఆయన ఒక మానవుడైయున్నాడు; కానీ రెండు రొట్టెలు మరియు ఐదు చేపలతో, ఐదు వేలమందికి ఆహారము పెడుతూ ఆయన దేవుడైయున్నాడు." అది నిజము. "దోనె అమరమున నిద్రపోవుచు, ఆయన ఒక మానవుడైయున్నాడు; కానీ ఆ నీళ్ళను నిమ్మళపరచగలిగినది ఆయనలో ఉన్న దేవుడే." ఎందుకని? ఆయన మరియు ఆయనయొక్క వర్తమానము ఒక్కటే.

77 ఆయన ఇట్లు చెప్పాడు, "నేను మరియు నా తండ్రి ఏకమైయున్నాము. నా తండ్రి నాయందు నివసించుచున్నాడు." ఆయనే శరీరమందు దైవత్వముయొక్క సంపూర్ణతయైయున్నాడు.

78 ఒక దినమున, నేను ఏడు సంఘకాలములను అందించుచున్నప్పుడు, అది ఎంతో అసాధారణమైనదిగా ఉందని నేను అనుకుంటున్నాను. అసలు ఆరంభములోనే, యేసు ఆ...ఆయన పైన ఆ తెల్లనిదానితో అక్కడ నిలబడియుండుటను నేను——నేను ఊహించలేకపోయాను, ఇట్లు చెప్పబడినది, "ఆయన తలవెండ్రుకలు తెల్లని ఉన్నిని పోలియున్నవి." ముప్పై-మూడేండ్ల వయస్సుగల ఒక పురుషుడు హిమమంత తెల్లగా ఎలా ఉంటాడన్నది నేను అర్థం చేసుకోలేకపోయాను.

79 నేను ఒక మంచి వేదపండితునికి, పెంతెకొస్తు వేదపండితునికి ఫోను చేశాను, అతడు ఒక ప్రియమైన మంచి మిత్రుడు. మంచిది, అది సహోదరుడు జాక్ మూర్. అతడు తెలివైనవాడు, జ్ఞానముగల వ్యక్తియైయున్నాడు. అతడు ఇట్లన్నాడు, "సహోదరుడా బ్రెన్హామ్, అది మహిమపరచబడిన యేసుయైయున్నాడు. ఆయన మహిమపరచబడిన తరువాత ఆయన చూడటానికి ఆ విధంగానే ఉన్నాడు." కాదు, నేను దానిని నమ్మలేకపోయాను. కాదు.

నేను——నేను——నేను ఇట్లన్నాను, "మంచిది, సహోదరుడా మూర్, నీకు ధన్యవాదములు."

80 నేను అక్కడ గదిలోనికి వెళ్ళి మరియు దేవునితో మాట్లాడటం ప్రారంభించాను. ఆయనను వెనుక దానియేలు వద్దకు తీసుకెళ్ళడానికి, నేను నా నిఘంటువును త్రిప్పాను, అక్కడ ఈ విధంగా చెప్పబడినది, "మరియు ఎవరి తలవెండ్రుకలైతే శుద్ధమైన గొర్రెబొచ్చువలె తెల్లగానుండెనో అట్టి ఒక మహా వృద్ధుని యొద్దకు అతడు వచ్చెను." నేను ఇట్లన్నాను, "ప్రభువా, నేను——నేను——నేను ఏమి చెప్పాలో నాకు తెలియదు, మరియు నేను ఆ బాధ్యతను కలిగియున్నాను." ఇప్పుడు, అది ఆ...మరియు గుర్తుంచుకోండి, అది ఏడు ముద్రలు తెరువబడుటకు, ఒక సంవత్సరమో లేదా అంతకన్నా ఎక్కువ కాలం

క్రితం సంగతియైయున్నది. నేను అక్కడ ఇట్లు ప్రార్థన చేసుకుంటూ ఉన్నాను, "ప్రభువా, అది ఏమిటి?"

81 మరియు నేను చూశాను, నా యెదుట, ఒక మనుష్యుడు నిలబడియున్నాడు మరియు అతడొక న్యాయాధిపతియైయున్నాడు, మరియు అతడు తెల్లని విగ్గును ధరించుకొనియున్నాడు. ఆ పూర్వకాలపు పాత న్యాయాధిపతులు అతడు సర్వాధికారము గలవాడని చూపించుటకు తెల్లని విగ్గును ధరించుకునేవారు.

82 మరియు పిదప నేను యేసును తెల్లని విగ్గుతో చూసినప్పుడు, ఆయన సర్వాధికారియైయున్నాడని, మనము ఎరిగియున్నటువంటి సత్యమునే అది నిర్ధారించుచున్నది అని నేనన్నాను. రూపాంతరపు కొండపైన దేవుడు అదే విషయానికి సాక్ష్యమిచ్చాడు, ఇట్లన్నాడు, "ఈయన నా ప్రియ కుమారుడు, ఈయన మాట వినుడి, సర్వాధికారియైయున్నాడు!"

83 పిదప ఏడు ముద్రల ఆరంభము వద్ద, ఆ ఏడుగురు దూతలు ఆ పిరమిడ్ రూపములో దిగి వచ్చినప్పుడు, అక్కడ నిలబడి, మరియు నన్ను తిరిగి ఇక్కడకు వచ్చి ఆ ఏడు ముద్రల మీద మాట్లాడమని, మరియు ఆయన నాతో ఉంటాడని, అవి, ఆ విడిచిపెట్టబడిన విషయాలు ఏమైయున్నవి అనేదానిని ఆయన నాకు చూపిస్తాడని నాకు చెప్పాడు. అది గ్రంథము వెనుక ముద్రించబడియున్నదని మరియు అది గ్రంథములో వ్రాయబడని ఒక విషయమైయుంటుందని నేనెల్లప్పుడూ అనుకునేవాణ్ణి, అయితే ఆయన దానిని చేయలేడని తెలియజేయబడటం జరిగినది. అది గ్రంథములో వ్రాయబడిన ఒక విషయం కాదు...అది గ్రంథములో దాచబడిన ఒక విషయమైయున్నది. "ఎవరైనను దానిలోని ఒక్క మాటను తీసివేసినా లేదా దానికి ఒక్క మాటను కలిపినా..." కావున అది ఈ ఏడు సంఘకాలములలోని ఆ గ్రంథములో ఉన్న ఒక మర్మమైయున్నది. వాటిలో ప్రతి ఒక్కటి ఒక—ఒక మర్మమును తీసుకొనివచ్చినది, ఇంత కాలముగా వారు తడబడుతున్నట్టి నీటి బాప్తిస్మము గురించి మరియు ఈ ఇతర విషయాల గురించియైయున్నది.

84 పిదప అది పైకి వెళ్ళినప్పుడు, కాలిఫోర్నియా, దిగువున మెక్సికో, టుసాన్ నుండియైన పెద్ద పరిశీలన శాలలు, అంతటా, దానిని ఫోటోను తీస్తూ ఉండినవి. అది ఒక మర్మయుక్తమైన దృశ్యమైయున్నది. అక్కడ, సరిగ్గా వెనుక అక్కడ కూర్చొనియున్న సహోదరుడు ఫ్రెడ్ సాత్‌మన్, నేను మరియు సహోదరుడు జీన్ నార్మన్, అది పైకి వెళ్ళినప్పుడు సరిగ్గా అక్కడే నిలబడియున్నాము. వారు ఫోటోను తీసారు, ఇప్పటికీ దాని విషయమేమిటో వారికి తెలియదు. కొద్దికాలం క్రితం ఇక్కడ, ప్రతి ఒక్కరూ ఇట్లంటూ ఉన్నారు, "ఇటు చూడండి. ఇది *ఈ* విధంగా కనిపించుచున్నది, మరియు ఆ దూతల రెక్కలు, అవి అక్కడ ఏ విధంగా ముడుచుకొనియుంచబడినవి కదా."

85 ఒక దినమున, దానిని కుడి వైపుకు త్రిప్పగా, సరిగ్గా హాఫ్మెన్ ఆయనను గీసినట్టుగానే పరిపూర్ణముగా యేసుక్రీస్తు అక్కడ ఉన్నాడు, చూస్తున్నాడు. అది తెల్లని విగ్గును ధరించుకొని, క్రిందకు భూమివైపు చూస్తూ అక్కడ నిలబడియున్నది, ఆయనే సర్వాధికారము గలవాడని చూపించుచున్నది. ఆకాశము దానిని ప్రకటిస్తుంది, బైబిలు దానిని ప్రకటిస్తుంది, వర్తమానము దానిని ప్రకటిస్తుంది, అన్నియు ఒకేదానిని ప్రకటించుచున్నవి. సర్వాధికారి, తెల్లని విగ్గును

ధరించియున్నాడు; క్రింద ఆయనయొక్క నల్లని గడ్డమును మీరు చూస్తారు. మీలో అనేకమంది ఆ ఫోటోను చూశారు. అక్కడ వెనుక మనము దానిని కలిగియున్నాము. కేవలం దానిని, కుడి ప్రక్కకు తిప్పండి, దానిని చూడండి. ఆయన అక్కడున్నాడు, ఆయనయొక్క ఫోటో తీయబడియుంటే ఎట్లుండేదో, సరిగ్గా అంతే పరిపూర్ణముగా ఉన్నది. వారు దానిని తప్పుడు కోణమునుండి చూస్తున్నారు. మీరు దానిని సరియైన కోణములో చూడవలసియున్నది. మరియు ప్రభువైన దేవుడు మాత్రమే ఏది సరియైన కోణమో బయలుపరచగలడు. దానిని నీ కుడివైపునకు త్రిప్పి మరియు దానిని చూడుము. అదిగో అక్కడే ఆయనున్నాడు, అక్కడ పైన ఫోటో తీయబడిన విధంగానే, పరిపూర్ణంగా ఉన్నాడు.

86 నేను ఆయనను చూసిన మొట్టమొదటిసారి, ఆయన హాఫ్మెన్ గీసిన-‐-శిరస్సు వలె కనిపించాడు. అంతకు ముందెన్నడూ నేను దానిని చూడలేదు. మరియు సంవత్సరాల తరువాత, బిల్లీ సండే యొక్క మందిరములో, నేను దానిని చూశాను. అప్పటి నుండి, నా ఇంటిలో ఆ పటము లేకుండ ఎప్పుడూలేదు.

87 పిదప, ఇక్కడ ఈ దర్శనములో, ఇక్కడ ఆకాశములో నేను చూసిన అదే దేవుడు, నేను ఒక చిన్న పిల్లవానిగా ఉన్నప్పుడు, ఎక్కడైతే ఈ పాఠశాల ఉన్నదో అక్కడ కనబడ్డాడని చెప్పుచున్నాను, ఆయన చూడటానికి ఆ విధంగానే ఉన్నాడు. మరియు ఇక్కడ ఆకాశములో, ముప్పై-మూడు సంవత్సరాల తరువాత, అది సత్యమని, దానిని తెలియజేయుచున్నాడు. ఆయన చూడటానికి ఆ విధంగానే ఉంటాడు; ఎవరో ఒకరి ఆలోచన ప్రకారంగా ఉన్నట్టి ఏదో ఒక మర్మయుక్తమైనవాడిగా కాదు.

88 వ్యాటికన్ లో, అక్కడ వారు——వారు——వారు క్రీస్తును గీసియున్నారు, ఒక చిన్న తెల్లని రింగు తిరిగిన గడ్డముతో లేదా ఆయన గదవ చుట్టూ, అరంగుళం పొడవున్న గడ్డముతో, అది *ఈ* విధంగా నేరుగా ఆయన నోరు పైనుండి చుట్టూ ఉన్నది, మరియు దానిని క్రీస్తు అని అంటారు.

89 ఒక పురాతనకాలపు ఆలయములో ఒకసారి నేను చూసినట్టి ఒక గ్రీకు చిత్రకారుడిని అది నాకు జ్ఞాపకము తెస్తున్నది, ఆదాము మరియు హవ్వ చూడటానికి ఎలా ఉన్నారో అది చూపించుచుడెను; వారు మృగములవలె లేదా మరిదేనివలెనో అగుపించారు. ఒక శరీర సంబంధమైన మనస్సు ఏదైనా ఒక ఆత్మ సంబంధమైన విషయము గురించి అంతవరకే గ్రహించగలదు. ఆదాము ఎన్నడూ జీవించనట్టి అత్యంత అందమైన పురుషుడని, మరియు హవ్వ అన్ని విధాలుగా పరిపూర్ణముగా ఉన్నట్టి ఒక స్త్రీయని నేను అనుకుంటున్నాను.

90 ఇప్పుడు శరీర సంబంధమైన మనస్సులు విషయాన్ని వారియొక్క స్వంత ఆలోచనలలో చుట్టివేస్తారు, పిదప దేవుడు క్రిందకు పంపించి మరియు ఆయనయొక్క శక్తిచేత ఆ విషయాన్ని వెల్లడిచేస్తాడు. సరిగ్గా అదే ఇక్కడ ఆహాబు దినములలో జరిగినది.

91 ఇప్పుడు, ఏలీయా దానిని చెప్పగలడని మనం కనుగొంటాము, ఎందుకనగా ఘడియయొక్క వర్తమానము మరియు దేవుని వాక్యము, లేదా, ఆ వర్తమానికుడు, ఆ వర్తమానము——ఆ వర్తమానము, మరియు వాక్యము, ఒక్కటే. ప్రవక్త, వాక్యము, వర్తమానము; వర్తమానికుడు, వర్తమానము మరియు వర్తమానము,

ఒకటేయైయున్నారు. యేసు ఇట్లన్నాడు, "నన్ను గూర్చి వ్రాయబడిన క్రియలు నేను చేయనియెడల, అప్పుడు నన్ను నమ్మకండి." అది బాగున్నది. ఏ మనిషియైనా అతడు మరియు అతని వర్తమానము ఒక్కటే.

92 అందుచేతనే ఈనాడు వారు దేవుని క్రియలను చేయుటను నమ్మరు, ఎందుకనగా వారు దేవుని వర్తమానమును స్వీకరించరు. వారు వర్తమానమును నమ్మరు.

93 అయితే మనము జీవించుచున్న దేవుని ఘడియను ఎవరైతే నమ్ముచున్నారో, వారికి ఈ సంగతులు దాచబడిన ఆహారమైయున్నది. కేవలం ఆలోచించండి, దేవుడు దానిని ఎంతగా మరుగుచేసాడంటే వారు నేరుగా దానివైపే చూస్తున్నారు కానీ దానిని కానలేకయున్నారు. ఏలీయా ఆ సిరియా సైన్యమునకు అంధత్వము కలుగజేసిన విధంగానే అది ఉన్నది. అదే విధానములో దేవుడు, బిడ్డయొక్క అనగా విశ్వాసియొక్క నిజమైన అసలైన ఆహారము పట్ల అవిశ్వాసికి గ్రుడ్డితనము కలుగజేస్తాడు.

94 ఏ నోవహును అయితే వారు, "ఒక మూఢుడు" అని అన్నారో, అతని నేత్రములే దేవుని వాక్యమునకు మరియు ఆ వాగ్దానమునకు తెరువబడియున్నవి. దేనినైతే వారు మూఢభక్తి అని అన్నారో, అదే విషయము నోవహును మరియు అతని కుటుంబమును రక్షించినది. చూడండి, అదే విషయము. ప్రజలు దేనిని హేళన చేస్తున్నారో, దాని కొరకే మనము ప్రార్థిస్తున్నాము. ప్రజలు దేనినైతే "వెఱ్ఱితనము," అని అంటున్నారో, మనము దానినే "ఘనమైనది" అని అంటున్నాము! లోకము దేనిని "ఘనమైనది" అని అంటుందో, దేవుడు దానిని "బుద్ధిహీనత" అని అంటాడు. మరియు లోకము దేనిని "బుద్ధిహీనత" అని అంటుందో, దేవుడు దానిని "ఘనమైనది" అని అంటాడు. సరియైనదానికి మరియు తప్పయైనదానికి మధ్య వ్యత్యాసము అదే. యేసు క్రీస్తు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు.

95 గుర్తుంచుకోండి, దేవునియొక్క ప్రణాళికచేత, దేవునియొక్క పిలుపుచేత, మరియు దేవునియొక్క వాక్యముచేత అతడు తనయొక్క రహస్య స్థలములోనికి వెళ్ళాడు. దేవునియొక్క ముందుజ్ఞానము ద్వారా, ప్రణాళిక ద్వారా మరియు అతని జీవితములో ఉన్న పిలుపు ద్వారా, మరియు వాక్య ప్రకారంగా ఏలీయా తనయొక్క రహస్య స్థలములోనికి ప్రవేశించాడు. మనము ప్రవేశించే విధానము అది కాకపోతే, మనము అక్కడికి ఎలా ప్రవేశిస్తామో నాకు తెలియదు.

96 మరియు గమనించండి, కరువు ప్రారంభమవ్వడానికి ముందే, ఏలీయా తన జీవనం కోసం ఈ రహస్య స్థలములోనికి వెళ్ళిపోయాడు. న్యాయతీర్పు భూమిని తాకడం మొదలగుటకుముందే, సంఘము అప్పటికే పిలువబడినది అనుదానికి అచ్చమైన సాదృశ్యమైయున్నది, న్యాయతీర్పు తాకుటకుముందే, వధువు అప్పటికే ఎన్నుకోబడి మరియు కేవలం ఎదురుచూస్తున్నది. దేవుని ఆహారాన్ని భుజిస్తూ, దేవుని ఆశీర్వాదాలను ఆనందిస్తూ, ఇదివరకే ఎదురుచూస్తున్నది. మనము నేరుగా ఎదుర్కొనుటకు వెళ్తున్నామని, మనము సరిగ్గా తీర్పు ఘడియలో ఉన్నామని సరియైన మతి స్థిమితములో ఉన్న ఏ వ్యక్తికైనా తెలుసు.

97 చూడండి! సహోదరుడా బ్యాంక్స్, ఈ రాత్రి ఇక్కడున్న మీలో అనేకమంది పురుషులు, ఆ ఉదయము అక్కడ ఆ పర్వతము మీద నిలబడియున్నారు.

98 మరియు ప్రభువు చిత్తమైతే, వచ్చే ఆదివారము ఉదయమున, నేను ఆ పర్వతము గురించి మాట్లాడగోరుచున్నాను. ఒక గొప్ప ప్రత్యక్షతను పొందుకున్నాను, ఈ రాత్రి నేను చెప్పకుండా ఉండలేకపోవుచున్నట్టి ఒక తదుపరి భాగమైయున్నది. కానీ నేను...చూశారా? మరియు స్థిరముగా, నిత్యమూ, ఒక దానివెంబడి ఒకటి జరుగుతూనేయున్నది. చూశారా? అది సంభవించకుండ ఎన్నడూ ఆగదు, ఏలయనగా అది **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** అయ్యున్నది.

99 నేను ఇక్కడ నిలబడి మరియు, "**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**, అది *ఈ* విధంగా మరియు *ఈ* విధంగా జరుగును" అని చెప్పడాన్ని, ఇక్కడున్న మీలో ప్రతి ఒక్కరూ, టేపులలోను వేలకు వేల పర్యాయాలు విన్నారు. మరియు అది ఆ విధంగానే ఉన్నదని వార్తాపత్రికలు మరియు మ్యాగజీన్లు కూడా ప్రకటించవలసివచ్చినది. అదంతా ఏమిటో వారికి తెలియదు, అయితే వారు దానిని చూశారు. అదేమిటో వారికి తెలియదు, కానీ వారు దానిని చూశారు, వాక్యమును ఖచ్చితంగా సత్యమైనదిగా చేయుచున్నారు.

100 మేము ఇక్కడ దిగువున ఆ నది వద్ద నిలుచొనియున్నాము, ఆ దినమున ప్రభువుయొక్క దూత దిగివచ్చాడు, ముప్పై-మూడు సంవత్సరాలు, లేదా, అది 1933లో యైయున్నది, క్రిందకు దిగివచ్చి ఆయన చేసినట్టి కార్యములను పలికాడు. వెళ్ళిపోయాడు, మరియు అక్కడ ఆ ఒడ్డున నిలబడియున్న అనేకులు, ఇట్లన్నారు, "బిల్లీ, దాని అర్థం ఏమిటి?"

101 నేను ఇట్లన్నాను, "అది నా కొరకు కాదు; అది మీ కొరకే. నేను నమ్ముచున్నాను; మీరు నమ్మరు." మరియు కేవలం నడుచుకుంటూ వెళ్ళిపోయాను.

102 పిదప ఆ సంఘకాపరి, నాతో ఇట్లన్నాడు, "అంటే, ఏడవ-తరగతి చదివిన నీవు, ప్రపంచమంతటికి వెళ్ళి మరియు చక్రవర్తులకు మరియు అధికారులకు మరియు రాజులకు మరియు అట్టివారికి ప్రార్థన చేయబోవుచున్నావని నీ ఉద్దేశ్యమా? మరియు, ఓ," ఇట్లన్నాడు, "దానిని మర్చిపో!"

103 నేను దానిని మర్చిపోలేకపోయాను, అది నా హృదయము మీద చెక్కబడినది. ఇప్పుడు ఇక్కడ ముప్పై-మూడు సంవత్సరాల తరువాత, ఆయన చెప్పిన ప్రతీది, అది ఎలా జరుగుతుందని ఆయన చెప్పాడో సరిగ్గా అలాగే జరిగినది. ఆయన దేవుడైయున్నాడు మరియు ఆయన విఫలమవ్వలేడు. ఆయన ఎల్లప్పుడు తన మాటను నిలబెట్టుకుంటాడు. ఆయన...దానిని ఎన్నడూ సందేహించకండి.

104 ఇప్పుడు, గమనించండి, అతడు దేవుని ప్రణాళిక ద్వారా (ముందు జ్ఞానము ద్వారా), దేవుని పిలుపు ద్వారా, మరియు దేవునియొక్క వాక్యము ద్వారా అతడు లోపలికి వెళ్ళాడు, మరియు కరువు రాకముందే లోపలికి వెళ్ళిపోయాడు.

ఇప్పుడు, న్యాయతీర్పు తాకుటకు సిద్ధంగా ఉన్నదని మనకు తెలుసు.

105 ఆ దినమున ఆ కొండపైన నిలబడియున్నాము, ఇక్కడ నిలబడియున్న సహోదరుడు బ్యాంక్స్ ఉడ్, మేము ఆ కొండ పైకి నడుచుకుంటూ వెళ్ళుచున్నాము. తదుపరి పది, పదిహేను నిమిషాలలో జరుగనైయున్న ఈ ప్రార్థనా వరుసకై,

మీ విశ్వాసమును కట్టుటకు బహుశా నేను దానిని, మరలా ఉటంకిస్తాను. నేను సహోదరుడు బ్యాంక్స్ కి కొంచెం ముందు నడుస్తూ ఉన్నాను. అతడు--- సహోదరి రూబీ అనారోగ్యంతో ఉన్నప్పుడు అతడు ఆమెను విడిచి వచ్చాడని నేననుకుంటున్నాను. మరియు అతడు నా వెనుక వస్తున్నాడు, అతని ముఖం ఎర్రబారియుండుటను, నేను గమనించాను. నేను వెనుకకు చూశాను. ఆ కొండను ఎక్కుటకు అతనికి కొంచెం కష్టంగా ఉండవచ్చునని నేను అనుకున్నాను, కావున నేను కొంచెం నెమ్మదిగా నడవడం మొదలుపెట్టాను. సరిగ్గా ఆ ఎడారులలో, ఆ విధంగా ఉన్న కొండలలో, ప్రభువుయొక్క దూతలు ప్రత్యక్షమైన ఆ స్థలములోనే యైయున్నది. దానికి కొన్ని నెలల క్రితం వారు ఎక్కడైతే ప్రత్యక్షమయ్యారో, నేరుగా అదే దిశలో మేము వెళ్ళుచున్నాము.

106 మరియు నేను ఆ కొండపైకి వెళ్ళుచుండగా, దేవునియొక్క ఆత్మ---నేను వెనుకకు తిరిగి, పర్వతము పైకి చూసినప్పుడు, ఆయన, "ఆ రాయిని తీసుకొని, మరియు '**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు,** తదుపరి కొన్ని గంటలలో నీవు దేవుని మహిమను చూస్తావు' అని అతనితో చెప్పు," అని అన్నాడు.

107 నేను కేవలం ఆ రాయిని తీసుకొని, మరియు, "సహోదరుడా బ్యాంక్స్, ఎందుకో నాకు తెలియదు," అని చెప్పి దానిని గాలిలోనికి పైకి విసిరివేసి, మరియు నేను ఇట్లన్నాను, "**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**, నీవు దేవుని మహిమను చూడబోవుచున్నావు."

అతడు ఇట్లన్నాడు, "అది రూబీ గురించా?"

108 నేను ఇట్లు చెప్పాను, "లేదు, బ్యాంక్స్, అది నీకుగాని లేదా రూబీకిగాని, ఇద్దరిలో ఎవరికీ సంబంధించినది కాదని నేను అనుకుంటున్నాను. అది కేవలం ఇట్లు చెప్పుచున్నదని నేను అనుకుంటున్నాను, '**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**, ఏదో జరుగబోవుచున్నది.'"

109 మరియు ఆ మరుసటి ఉదయమున మేము అక్కడ నిలబడియున్నప్పుడు, వారిలో చాలామంది, ఇప్పుడిక్కడ ఎంతమంది కూర్చొనియున్నారో నాకు తెలియదు, మేము పన్నెండు లేదా పద్నాలుగు, పదిహేను మంది అక్కడ కూర్చొనియున్నాము. ఉన్నట్టుండి, ఒక సేవకుడు నా దగ్గరకు నడిచి వచ్చి మరియు ఇట్లన్నాడు, "సహోదరుడా బ్రెన్హామ్," అతడు ఇట్లన్నాడు, "నా పేరు ఫలానా-ఫలానా-అయ్యున్నది." ఇంకా ఇట్లన్నాడు, "కాలిఫోర్నియాలో నీకు స్పాన్సర్ చేసేవారిలో నేను ఒకడను."

110 నేను ఇట్లు చెప్పాను, "అయ్యా, మిమ్మల్ని కలుసుకోవడం నాకు ఆనందంగా ఉంది." అతడు డగ్లస్ మెక్ హ్యూస్ అయ్యున్నాడు. అతడు ఇట్లన్నాడు, "నేను---" నేను ఇట్లన్నాను, "మిమ్మల్ని కలుసుకొనుటకు నాకు ఆనందంగా ఉన్నది." అతనితో కరచాలనం చేశాను.

111 అతడు ఇట్లన్నాడు, "మంచిది, ఇప్పుడు, నేను నిన్ను ఒక ప్రశ్న అడగాలనుకుంటున్నాను." ఇట్లన్నాడు---ఇక్కడ ధర్మకర్తయైనట్టి; రాయ్ రాబర్సన్, సహోదరుడు ఉడ్, టెర్రీ మరియు బిల్లీ, మరియు, ఓ, సహోదరుడు మ్యాక్ ఎనాలి, మరియు ఇంకా ఎందరు అక్కడ నిలబడియున్నారో నాకు తెలియదు. మరియు నేను---అతడు ఇట్లన్నాడు, "నేను నిన్ను ఒకటి అడుగగోరుచున్నాను."

అతడిట్లన్నాడు, “బయట ఇటువంటి చోట ప్రభువు నీకు ఎన్నడైనా దర్శనములు ఇస్తాడా?”

112 నేనిట్లు చెప్పాను, “అవును, సహోదరుడా, అయితే ఒక విధంగా దానినుండి దూరంగా ఉండుటకు, విశ్రాంతి తీసుకొనుటకు నేను బయట ఇక్కడికి వస్తుంటాను.”

మరియు నేను *ఈ* విధంగా తిరిగి చూశాను, మరియు భారీఖాయంగల ఒక వైద్యుడు అతని వైపు చూస్తూ, ఇట్లు చెప్పడాన్ని నేను చూశాను, “గౌరవనీయమైన. మెక్ హ్యూస్, నీ కంటిలో ఉన్న ఈ ఎలర్జీ అనేది త్వరలో నీ కన్నును పోగొడుతుంది. రెండు సంవత్సరములు నేను నీకు వైద్యం చేశాను, మరియు దాని విషయమై నేను ఏమియు చేయలేను.”

మరియు నేను ఇతని వైపు తిరిగాను. నేను ఇట్లన్నాను, “నీవు నన్ను ఎందుకొరకు దానిని అడిగావంటే, ఈ మధ్యనే ఒక దినమున, నీ వైద్యుడు, ‘ఆ ఎలర్జీ నీ కంటిలో ఉన్నది,’ అని నీతో చెప్పాడు.” అది మధ్యాహ్నవేళయై యున్నది, దాదాపు పదకొండు గంటల సమయమైయున్నది, మరియు అతడు కూలింగ్ అద్దాలను పెట్టుకొనియున్నాడు. నేను ఇట్లు చెప్పాను, “కారణమేమిటంటే; సూర్యుణ్ణి బట్టి నీవు వాటిని ధరించడంలేదు, అది నీ కన్నువలనైయున్నది. నీవు ‘ఆ కన్నును కోల్పోబోతున్నావు,’ అని అతడు నీకు చెప్పాడు.”

మరియు అతడు ఏడ్వటం మొదలుపెట్టాడు, ఇట్లన్నాడు, “అది వాస్తవము.”

113 నేను మరలా నడవడానికి వెనక్కి తిరిగాను, నా చేతిలో ఒక పార ఉన్నది. మరియు నేను చూశాను; అతడక్కడ నిలబడి నా వైపు చూస్తూ ఉండుటను, అతని కళ్ళు ఎంతో ప్రకాశవంతముగా ఉండుటను నేను చూశాను. నేను ఇట్లన్నాను, “అయితే **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**, నీవు ఆ కన్నును కోల్పోబోవడంలేదు.” గడిచిన ఈ ఆకురాలు కాలములో నేనతనితో కలిసి వేటాడుతూ ఉన్నాను, అతడు నాకంటెను మరియు గుంపులో ఉన్న ఇంకెవరి కంటెను బాగుగా చూడగలుగుచున్నాడు. అతడు ఎన్నడూ- - -

114 మరియు పెద్ద వయస్కురాలైన ఒక స్త్రీ తన మేజోళ్ళను క్రిందకు లాగి మరియు ఆమె వస్త్రపు ప్రక్కటంచును పైకి లేపడమును నేను చూశాను. ఆమె ఇట్లన్నది, “కుమారుడా, నీవు సహోదరుడు బ్రెన్హామ్ ను చూసినట్లైతే, నా పాదముల కొరకు ప్రార్థించమని ఆయనతో చెప్పు.” మరియు నేనక్కడ చూశాను, మరియు చిన్న- - - ఆమె పాదములపై అంతటా, కణుతులవంటివి వ్రేలాడుచున్నవి.

115 నేను ఇట్లన్నాను, “మీ అమ్మగారు నెరసిన-వెంట్రుకలు గల ఒక స్త్రీయైయున్నది. ‘నా కుమారుడా,’ మీరు చూడండి. నీవు నన్ను చూసినట్లైతే, ఆమె పాదముల కొరకు నాతో ప్రార్థన చేపించమని, నీవు బయలుదేరేముందు ఆమె నీకు చెప్పినది. ఆమెకు చిన్న కణితులవంటివి ఉన్నవి, ఆమె పాదములపై అంతటా వ్రేలాడుచున్నవి.” అతడు ఆశ్చర్యంతో దాదాపు స్పృహ కోల్పోయినట్లయ్యాడు.

“అది నిజం,” అని అన్నాడు.

నేను ఇట్లు చెప్పాను, “ఆమెను చింతించవద్దని చెప్పు. అది బాగవుతుంది.”

116 నేను తిరిగి నడవటం మొదలుపెట్టాను. అప్పుడు దేవునియొక్క స్వరము మాట్లాడి, ఇట్లు చెప్పుటను నేను విన్నాను, “త్వరగా, దారిలోనుండి ప్రక్కకు తొలగండి.”

రాయ్ రాబర్సన్ అక్కడ నిలబడియున్నాడు, అతడొక యుద్ధ యోధుడని ఎరిగియుండి, నేను అతని భుజముపై నా చెయ్యిని వేసి, నేను ఇట్లన్నాను “సహోదరుడా రాయ్, మీకు సాధ్యమైనంత తొందరగా, దాక్కోండి!”

అతడు ఇట్లడిగాడు, “విషయం ఏమిటి?”

నేను ఇట్లన్నాను, “దారిలోనుండి తొలగిపోండి! దాక్కోండి!”

117 మరియు నేను నడుచుకుంటూ వెళ్ళడం ప్రారంభించాను, నా పారను క్రిందపెట్టి, వెనుకకు తిరిగి, నా టోపీని తీసివేసాను. మరియు ఇదిగో ఆయన వచ్చాడు, దేవుని మహిమ సుడిగాలిలోనికి కుమ్మరించబడుచూ ఆ విధంగా పర్వతముయొక్క ప్రక్కను చీల్చివేసి, మరియు బ్రద్దలు చేసినది మరియు ఆ స్థలమును ఆ విధంగా కుదిపివేసినది, నాకు కేవలం మూడు లేదా నాలుగు; ఐదు అడుగుల ఎత్తులో ఉన్నట్టి, పొదలయొక్క పైభాగమును నరికివేసినది. ఒక గొట్టము ఆకారములో తిరిగి పైకి వెళ్ళినది; అది మరలా పేలినది. మరియు, మరలా వచ్చినది, మూడుసార్లు వచ్చినది.

118 పిదప మూడవసారి వచ్చి, అది వెళ్ళిపోయినప్పుడు, సహోదరుడు బ్యాంక్స్ నా దగ్గరకు వచ్చి, ఇట్లన్నాడు, “నీవు మాట్లాడుచున్నది దాని గురించేనా?”

“అవును,” అని నేనన్నాను.

ఇట్లడిగాడు, “అదేమిటి?”

119 నేను ఇట్లు చెప్పాను, “దేవుడు సుడిగాలులలో ప్రత్యక్షమవుతాడు.” నేను ప్రజలకు చెప్పవలెనని ఆయన కోరాడో లేదో నాకు తెలియదు.

120 పిదప నేను ముందుకు వెళ్ళి మరియు కొద్దిగా ప్రార్థించుకున్నాను. అప్పుడు నేను వారికి చెప్పవచ్చని ఆయన నాతో చెప్పాడు. నేను ఇట్లన్నాను, “అది తీర్పు పశ్చిమ తీరమును తాకుటయైయున్నది.” ఈ దినమున దానిని చూడండి! అది జరిగిన కొన్ని గంటలకే ఏమి జరిగినదో చూడండి: అలాస్కా మునిగిపోయినది. మరియు ఇప్పుడు అదంతా మునిగిపోవుచున్నది. మనము తీర్పులోనికి ప్రవేశించుచున్నాము. కనికరము నిరాకరించబడినది.

121 అయితే దేవునికి కృతజ్ఞతలు చెల్లును గాక, మనము దాచబడిన ఆహారమును, ఆత్మీయ ఆహారమును కలిగియున్నాము, అదేమిటనగా ఈ చివరి దినములలో తన ప్రజల మధ్యన తననుతాను నిర్ధారించుకుంటున్న యేసుక్రీస్తును గూర్చిన ప్రత్యక్షతయొక్క, మంచితనము మరియు కనికరముపై మనము బ్రతుకుచున్నాము. ఆమేన్! వారు లోపలికి వెళ్ళారు. కరువు రాకమునుపే ఏలీయా లోపలికి వెళ్ళాడు. తీర్పు రాకముందే దేవుడు లోపలికి వచ్చినందుకు దేవుని కృతజ్ఞతలు. ఇప్పుడు బయటకు వచ్చి మరియు లోపలికి వెళ్ళే ఒక సమయమైయున్నది, ఆ సంఘసంస్థల నుండి బయటకు వచ్చి మరియు క్రీస్తులోనికి వెళ్ళుటయైయున్నది, నిజమైన విశ్వాసులందరికి బయటకు-వచ్చి మరియు లోపలకు-వెళ్ళు ఒక సమయమైయున్నది.

122 పిదప అతడు పిలువబడ్డాడు, మరియు అక్కడ నివాసమున్నాడు. గుర్తుంచుకోండి, దేవుడు అతణ్ణి పిలిచేవరకు అతడెన్నడూ ఆ వాగును విడిచి వెళ్ళలేదు.

123 మరియు ఆ కరువు దాదాపు ముగియనై యున్నప్పుడు, ఆయన అతడిని అక్కడనుండి, దిగువున ఒక విధవరాలి ఇంటికి పిలిచాడు. గమనించండి, ఆయన ఈ విధవరాలి యొద్దకు పిలిచాడు. మరియు ఈ విధవరాలు అవిశ్వాసులతో సహవాసము చేయలేదు; ఆ కరువు కాలములో మృగముయొక్క ముద్రను తీసుకోలేదు. కావున ఆయన ఆమెను...ఈ విధవరాలిని పోషించుటకు ఏలీయాను పిలిచాడు. వారు కేవలం ఒక్క చిన్న రొట్టె ముక్కను కలిగియున్నారు, ఒక్క చిన్నదానిమీదనే ఆమె ఆధారపడియున్నది. మరియు ఏలీయా ఇట్లన్నాడు, "మొదట, దానిని నాకు ఇమ్ము. ఏలయనగా, **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**, ప్రభువైన దేవుడు భూమి మీద వర్షము కురిపించువరకు, ఆ తొట్టి ఖాళీ అవ్వదు ఆ బుడ్డియును ఎండిపోదు." దేవుడిని మొదట ఉంచుట, ఆయన వాక్యమును మొదట ఉంచుట!

124 గమనించండి, తొట్టిలో పిండి ఉన్నది. ఆమె పిండి కొరకు వెళ్ళిన ప్రతిసారి, తొట్టిలో పిండి ఉన్నది. ఆమె దాని కొరకు వెళ్ళిన ప్రతిసారి, బుడ్డిలో నూనె ఉన్నది. ఎందుకు? నైవేద్యము-లో పిండి క్రీస్తుకు సాదృశ్యముగా ఉన్నది. వాటన్నిటినీ నలుగగొట్టుటకు, ఇసురురాళ్ళు సరిగ్గా అమర్చబడవలసియున్నవి. ఈ పిండిలోని ప్రతి గింజయు ఖచ్చితంగా ఒకే విధంగా ఉండి, ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడని చూపించుచున్నవి. అది వాక్యమైయున్నది, వాక్యమును నిర్ధారించుటకు, వర్తమానమును వెంబడిస్తున్న జీవాహారమైయున్నది.

125 స్నేహితులారా, ఈనాడు అది ఆ విధంగానే ఉన్నది. ఈ రోజు అది ఆ విధంగానే ఉన్నది, బిడ్డలు తినే జీవపు రొట్టె, దేవుని వర్తమానమును వెంబడిస్తుంది, అది కరువు కాలములో వారిని పోషించుటకైయున్నది. ఈనాడు ఆయన మనమధ్య నిలబడియున్నట్లైతే ఏమిటి? సరిగ్గా ఇప్పుడే ఆయన మనమధ్యన నిలబడియున్నట్లైతే ఏమిటి? సరిగ్గా ఆయన ఇక్కడ భూమి మీద శరీరములో ఉన్నప్పుడు చేసినట్లే ఆయన ప్రవర్తిస్తాడు మరియు అట్లే చేస్తాడు. వధువు భర్తలో భాగమైయున్నది, సంఘము సరిగ్గా క్రీస్తు వలెనే ఉన్నది. "నేను చేయు క్రియలు మీరును చేయుదురు." మరియు దానిని చేసినది వాక్యమేయైయున్నది. ఆయన చేసిన క్రియలను మనము కూడా చేస్తామని ఆయన మనకు చెప్పాడు.

126 ఇక్కడ మరలా మనము గమనిస్తాము, ఆ దినమున అది ఏలీయాకు చేసినట్లే, వాక్యము మనలో ఉండి మరియు మన యొద్దకు వచ్చినయెడల, అది అతడు చేసినదానినే చేస్తుంది, లోకమునకు మరుగుచేయబడిన దేవుని సంగతులపైన అతడు పోషింపబడతాడు. ఓ! మరలా, అది వర్తమానమును మరియు వర్తమానికుడిని ఒక్కటిగా చేస్తుంది. ఆత్మీయ ఆహారము సిద్ధముగా ఉన్నది, మరియు ఇప్పుడు అది తగిన ఋతువులో ఉన్నది. మరియు మీరు దానిని కోరినయెడల, మీలో ప్రతి ఒక్కరూ ఈ ఆహారాన్ని భుజించవచ్చును, ఈ ఘడియయొక్క సమస్తమైన అవిశ్వాసము నుండి విడుదలపొందుటకు

మీరు ఇష్టపడుచున్నట్లైతే, మీరు క్రీస్తునొద్దకు వచ్చుటకు, ఆయనయొక్క వాగ్దానములోనికి వచ్చుటకు సిద్ధంగా ఉన్నట్లైతే తినవచ్చును.

మరియు ఆయన వాగ్దానాలను జ్ఞాపకము చేసుకోండి, మలాకీ 4 లో, లూకా 17:30, ఇంకా పరిశుద్ధ యోహాను 14:12 లో, మరియు ఇంకెన్ని లేఖనాలు ఉన్నాయో, యోవేలు 2:38, మరి ఆయన ఏమి చేస్తాడనేదాని గురించి, లేదా 2:28 లో, ఈ అంత్య దినములలో ఆయన ఏమి చేస్తాడనేదాని గురించి చెప్పుచున్నవి. మరియు ఈ చివరి దినములలో వెలుగు కలుగునని ప్రవక్త ఏ విధంగా చెప్పాడు కదా, అది ఎలా పనిచేస్తుందో, అది ఏమి చేస్తుందో చెప్పాడు. ఆ లేఖనములన్నియు ఈ కడవరి దినములవైపు చూపిస్తున్నవి. మరియు అది క్రీస్తే! ఇప్పుడు మీరు దానిలో, ఆ రహస్య స్థలములో దాగుకొనగలిగితే, మీరు భుజిస్తూ దేవునియొక్క మంచితనమును మరియు కనికరమును చూడవచ్చును. మీరు వ్యాధితోనున్నారా, అక్కడ స్వస్థత ఉన్నది.

127 తరువాత, ఎలీషా పిలిచినది, మీకు జ్ఞాపకమున్నదా---అతడు ఆ భోజ-నమును, క్రీస్తును భుజించి, మరియు దానితో ఆ విధవరాలి ఇంటిని పోషించిన తరువాతయైయున్నది. గమనించండి, ఆ తరువాత అతడు ఆకాశము నుండి అగ్నిని పిలిచి, మరియు అటువంటిది చేసినప్పుడు, అతడు దేవునిచేత పంపబడినవాడని, ప్రవక్త ఆత్మగలవాడని ఋజువు చేసాడు.

128 గమనించండి, అరణ్యములో, అక్కడ బదరీ వృక్షము క్రింద అతడు పడుకొనియున్నప్పుడు, అదే రకమైన పిండితో ఒక దూత దిగి వచ్చి, మరియు కొన్ని అప్పములను కాల్చి అతడిని పోషించాడు. మరియు అతడు మరలా కొద్ది సేపటి వరకు అతడిని నిద్రబుచ్చి, పిదప అతణ్ణి నిద్రలేపి, మరియు అక్కడ అతని కొరకు పిండితో చేసిన మరికొన్ని అప్పములను కాల్చియుంచాడు. మరియు అతడు ఆ అప్పముల బలముచేత నలభై దినములు నడిచివెళ్ళాడు. దేవునికి మహిమ! ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాడు. ఓ, మనము ఆయనను ఎంతగా ప్రేమిస్తున్నాము కదా, ఋతువునకు తగిన ఆత్మీయ ఆహారము!

129 "పిల్లల రొట్టె తీసి కుక్కపిల్లలకు వేయుట యుక్తము కాదు." అదే విషయాన్ని యేసు సురోఫెనికయ స్త్రీతో చెప్పలేదా? ఆయన తన స్వజనుల యొద్దకు పంపబడ్డాడు. అది నిజం. మరియు ఆయన వచ్చినది వారి యొద్దకే---ఆయన ఎన్నడూ అన్యజనుల యొద్దకు వెళ్ళలేదు.

130 మరియు ఇప్పుడు ఈ దినమున ఆయన అన్యులను వారి సమయములో దర్శించుచున్నాడు, మరియు అది యుక్తము కాదు---

131 మీరు ఇట్లంటారు, "వర్తమానము ఈ గొప్ప పెద్ద స్థలములలోనికి, ఈ పెద్ద సభలలోనికి, సంఘశాఖలలోనికి ఎందుకని వెళ్ళడంలేదు?"

132 అది వారి ఆహారము కాదు. అది సంఘము, అని చెప్పుకునేవారి, ఆహారము కాదు. అది వధువుయొక్క ఆహారమైయున్నది. అది ఋతువునకు తగిన ఆత్మీయ ఆహారమైయున్నది. అది వారి కడుపులో జబ్బును కలుగజేసినట్లుగా చేస్తుంది. అది వారు తట్టుకోలేనంతటి విషయమైయున్నది. చూశారా? చూశారా? మీరు——మీరు——మీరు దానిని చేయలేరు. కానీ, పిల్లలకైతే, అది ఆహారమైయున్నది, అది

జీవమైయున్నది, అది నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్న యేసుక్రీస్తు యైయున్నాడు.

133 మనము ఇప్పుడు ప్రార్థనా వరుసను ప్రారంభించకపోతే మనకు చాల ఆలస్యమైపోతుంది, కావున ఒక్క క్షణము మనము మన తలలు వంచుదాము.

134 ప్రియమైన దేవా, ఋతువునకు తగిన ఆహారము, ఆత్మీయ ఆహారము. లోకమునకు దాని గురించి ఏమియు తెలియనటువంటి ఒక విషయమైయున్నది. ఆ రాత్రి లేదా ఆ రోజు, అక్కడ సమరయలో మా ప్రభువు చెప్పుటను మేము వినుచున్నాము, ఎలీషా నడిచి వెళ్ళి మరియు, "ఏమిటీ, నేను దానికి ఆజ్ఞ ఇచ్చే వరకు మంచైనా కురువదు" అని చెప్పిన అదే చోటుయైయున్నది. అక్కడే యేసు నిలబడి తన శిష్యులతో ఇట్లు చెప్పుచున్నాడు.

వారిట్లన్నారు, "బోధకుడా, నీవెందుకని భోజనము చేయడంలేదు?"

అందుకు ఆయన ఇట్లు చెప్పాడు, "మీకు తెలియని ఆహారము నాకున్నది."

135 నిజమే, ప్రభువా, దేవుని చిత్తమును నెరవేర్చుటయు, ఆయన ఘడియలో దేవుని క్రియలు ప్రత్యక్షపరచబడునట్లు చూసుకొనుటయు ఆయనకు ఆహారమైయున్నది. అది జరిగించబడునట్లు చూసుకొనుటకే ఆయన అక్కడ ఉన్నాడు. "నా తండ్రి మొదట నాకు చూపించితేనే గాని నేను దేనిని చేయను. తండ్రి నాకు దేనిని చూపిస్తాడో, దానినే నేను చేస్తాను."

136 మరియు, తండ్రీ, ఈనాడు అది ఆ విధంగానే ఉన్నది. నామకార్థమైనవారికి దాని గురించి ఏమియు తెలియనట్టి, ఆహారమునకు, ఆత్మీయ ఆహారమునకు, సంఘము, నిజమైన విశ్వాసి, విశ్వాసుల శరీరము, ప్రవేశమును కలిగియున్నారు. తండ్రీ, ఈ ఆహారము గురించి, లోకమునకు ఏమియు తెలియదు. కానీ నీ సంఘము, నీ ప్రజలు, నీ కుమారుని యొక్క వధువు మాత్రం, దానిని ప్రేమించుచున్నది.

137 వైద్యులు విఫలమైనప్పుడు, మా శరీరముల స్వస్థత కొరకు మాకు మార్గమున్నది. మేము దీనికి ప్రవేశమును కలిగియున్నాము. ఆయన తన సంఘానికి ఇచ్చినటువంటి, దేవునియొక్క ఆహారములలో, ఇది ఒకటైయున్నది, మరియు విశ్వసించుచున్న ఆయన పిల్లలకు ఈ అంత్య దినములలో వాగ్దానము చేసినదైయున్నది. తండ్రీ, విశ్వసించు పిల్లలుగా ఉండుటకు మాకు సహాయము చేయుము, ఏలయనగా విశ్వాసులకు సమస్తము సాధ్యమే. ప్రియమైన దేవా, దానిని అనుగ్రహించుము. యేసు నామములో మేము దానిని అడుగుచున్నాము. ఆమేన్.

138 వారు కొన్ని ప్రార్థనా కార్డులను ఇచ్చినట్లు బిల్లీ నాతో చెప్పాడని నేను నమ్ముచున్నాను. ప్రార్థనా కార్డు మీద ఉన్న అక్షరమును ఎవరైనా నాకు చెప్తే, అదే నాకు చాలు. [ఎవరో ఇట్లు చెప్పారు, "C."—సంపా.] C, మంచిది, నేను మన వరుసను మొదలుపెట్టుటకు, మనము C, ఒకటిని, తీసుకొని మరియు ప్రారంభించుదాము. చూడండి, ఇప్పుడు, వారు అంతటా ఉండవచ్చును. ఇప్పుడు, ప్రతి ఒక్కరూ-...మంచిది, చూడండి, నేను దీనిని ప్రయత్నించబోవుచున్నాను. మనము దీనిని చేయవచ్చో లేదో నాకు తెలియదు. లేదా మనము కేవలం ఒక పిలుపు వరుసను కలిగియుండి; మీరు అలాగే కూర్చొనియుండవచ్చును.

నాకు అది ముఖ్యం కాదు. మీరు ఇక్కడ వేదికపైకి వచ్చినా, లేదా ఒక పిలుపు వరుసను కలిగియున్నా, ఏ విధంగానైనా, పర్వాలేదు. నేను కేవలం పూర్తిగా పరిశుద్ధాత్మ మీదనే ఆధారపడుచున్నాను. నేను బోధించిన ఈ వాక్యమును ఆయన నిర్ధారించుటకు నేను ఆయన మీద ఆధారపడుచున్నాను.

139 సహోదరుడా జార్జ్ రైట్, నేను దానిని నమ్ముచున్నాను. ఒక చిన్న పిల్లవాడిగా ఉన్నప్పుడు, అనేక సంవత్సరాల క్రితం మీ ఇంటికి వచ్చి, చెట్టు మీద కూర్చొనియున్న ఆ విప్పూర్విల్ పక్షి కూయుటను వింటుండేవాణ్ణి, నేనింకనూ అదే వర్తమానమును నమ్ముచున్నాను. అది అదే రీతిగా ఉన్నదని నేను నమ్ముచున్నాను.

140 మంచిది, ప్రార్థనా వరుసకొరకు వారు వెనుక ఇక్కడ స్థలము కలుగజేయుటను నేను చూస్తున్నాను. సరి, ప్రార్థనా కార్డు C, నంబరు ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు, మొదట వచ్చి మరియు సరిగ్గా ఇక్కడ నిలబడండి. మీరు నిలబడలేనియెడల, మీరు కేవలం మీ చేతులు పైకెత్తుతే చాలు, వారిలో కొందరు వచ్చి మిమ్మల్ని మోసుకొని తెస్తారు. [సహోదరుడు బ్రెన్హామ్ గారితో ఎవరో మాట్లాడుచున్నారు—సంపా.] (అదేమిటి? అవును. అహ-హహ్.) ప్రార్థనా కార్డు C, ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు. మరియు ఇప్పుడు గమనించండి, ప్రార్థనా కార్డు లేనివారైన మీరు...

141 ఇప్పుడు, నేను ఇటువంటి ప్రార్థనా వరుసను కలిగియుండి చాలా, చాలా కాలమగుచున్నది. మనము ఇక్కడ మందిరమును కట్టినప్పుడు నాకు ఇవ్వబడిన ఆజ్ఞ ఎంతమందికి గుర్తున్నది? ఇట్లు చెప్పెను, "సువార్తికుని పని చేయుము." నేను ఒక సువార్తికుడిని అని చెప్పలేదు. ఇట్లు చెప్పెను, "సువార్తికుని పని చేయుము," చూశారా, "ఏలయనగా అది మార్చబడే ఒక ఘడియ వచ్చును." ఆ ఘడియ వచ్చుచున్నది. మంచిది. ఇప్పుడు, దీనిలో, ఆయన...

142 మీరు రెండు లేదా మూడు వేర్వేరు పరిచర్యలను కలగలుపు చేయలేరు, ఒకే సమయంలో, కాపరిగా ఉంటూ సువార్తికునిగా ఉండలేరు. మీరు ఒక్క సమయములోనే ఒక—ఒక ప్రవక్తగా ఉంటూ మరియు ఒక కాపరిగా ఉండలేరు, చూడండి, ఎందుకనగా మీరు వేరువేరు పనులను, వేరువేరు పరిచర్యను కలిగియుంటారు.

143 అయితే నా వర్తమానములో నేను ఏమి చేయాలన్నది ప్రభువు నాకు అనుగ్రహించాడు. అయితే పిదప ఆయన ఇట్లు చెప్పాడు, "సువార్తికుని పని చేయుము, నీ పరిచర్యను సంపూర్ణముగా జరిగించుము, ఎందుకనగా వారు హితబోధను సహింపని ఒక కాలము వచ్చును." అది ఇప్పుడు వచ్చియుండలేదంటే మరేమిటి! ప్రతి సంఘశాఖ నన్ను తిరస్కరించింది. వారు హితబోధను సహించరు. "అయితే తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమకొరకు పోగుచేసుకొందురు, మరియు వారు కల్పనాకథలవైపు తిరుగుదురు. మరియు మోషేను ఎదిరించిన యన్నే యంబ్రేల వలె వారు గొప్ప కార్యములు చేయుచు తమ ఇష్టానుసారముగా జరిగించెదరు, అయినను వారి అవివేకము తేటపరచబడును." చూశారా? చూశారా? మంచిది, అనుకరణలు! మీరు చూడండి ఏ విధంగా యంబ్రే...

144 మరియు, 1933 నుండి, అది సరిగ్గా అక్కడ-...(ఆ మందిరముయొక్క)...-

మూలరాయిలో ఉండియున్నదని పరలోకమందున్న దేవునికి తెలుసు, బైబిలుయొక్క పేజీలో వ్రాయబడియున్నది, సరిగ్గా అక్కడే ఉండియున్నది. వారు దానిని ఎలా చేశారో చూడండి. ఏమి సంభవించినదో చూడండి. అనుకరణలు, ఖచ్చితంగా అంతే. ఇట్లు చెప్పబడినది, "వీరిని ఆలాగే వదిలివేయుము, యన్నే యంబ్రేల అవివేకమేలాగు తేటపరచబడెనో వీరిది కూడా అలాగే తేటపరచబడును." ఇక్కడ మనము ఆ దినములోనే ఉన్నాము.

145 అప్పుడు మనము కేవలం మూలరాతిని వేస్తున్నప్పుడు నేను సంఘాన్ని చూశాను, ప్రజలు కిటికీల వద్ద మరియు అంతటా ఆనుకొనియుండి, మందిరపు గోడలవద్ద చుట్టూ నిలబడియున్నారు. అక్కడే మీరున్నారు. వారు ఇట్లన్నారు, అది నిర్మించబడినప్పుడు, ఈ పట్టణములోని ప్రజలు, ఇట్లన్నారు, "ఆరు నెలల్లోనే..." మనమేమో ఒక మందిరాన్ని కట్టుటకు ఒక్క డాలరు ఎనభై సెంట్లను కలిగియున్నాము, గ్యారేజీలు గల అనేకమంది ప్రజలు ఇక అది వారి గ్యారేజీ కాబోతుందని నిర్ణయించేసుకున్నారు. అయితే అది ఇంకనూ దేవుని గొఱ్ఱెలకు గొఱ్ఱెల దొడ్డిగానే ఉన్నది.

146 ఒకటి, రెండు, మూడు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది. C, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది. మంచిది.

147 ఇప్పుడు, "ప్రభువైన నేనే దానిని నాటియున్నాను, ఎవడును దానిని నా చేతిలోనుండి అపహరింపకుండునట్లు రాత్రింబగళ్ళు నేను దానికి నీరు కట్టెదను." విమర్శను చూడండి! దానికి సహకరించుటకు ఏ సంఘశాఖ లేదు. దానివంటి సంఘములు ఇక్కడ ఈ దేశములో ఎక్కడా లేవు. దేశములో పెంతెకొస్తు లేదు, దానిని భరించుటకు ఏదియు లేదు. ప్రతి ఒక్కరూ నీటి బాప్తిస్మమునకు విరోధంగా ఉన్నారు, ప్రతి ఒక్కరూ ఈ మిగతా విషయాలన్నిటికీ వ్యతిరేకముగా ఉన్నారు. చివరకు నా స్వంత కుటుంబములో కూడా అలాగే ఉన్నది, నా స్వంత తండ్రియే నన్ను గుమ్మములో నుండి నెట్టివేశాడు, నేను నా బట్టలను ఒక చిన్న కాగితపు సంచిలో పెట్టుకొని బయటకువెళ్ళి మరియు న్యూ ఆల్బనీలో నివసించాను. నిజము.

> అయితే నేను ఇదివరకే అనేకమైన అపాయములు, శ్రమలు,
> మరియు ఉరులగుండా వచ్చాను;
> ఇంతదూరము నన్ను సురక్షితంగా తీసుకొనివచ్చినది
> కృపయే,

నేను యాభై-ఆరు సంవత్సరముల వయస్సు కలిగియున్నాను, మరియు త్వరలో నేను ఆ నదిని దాటవలసియున్నాను.

> కృపయే నన్ను తీసుకొనివెళ్తుంది.

> సూర్యుని వలె ప్రకాశించుచు,
> నేను అక్కడ పదివేల సంవత్సరములు ఉండినను;
> మనము మొదట ఆరంభించినప్పటినుండి
> దేవునికి స్తుతి పాడుటకు మనకు దినములు సరిపోవు.

ఓ, నేను యేసును ఎంతగా ప్రేమిస్తున్నానో! నా ప్రపంచమంతా ఆయనే!

148 ఓ, మంచిది, నేను ఎన్నిటిని...? నేను ఎక్కడ ఆపివేసాను, పది దగ్గరనా? మనము ఇంకొంతమందిని తీసికోగలమా? మంచిది. అది ఏమిటి, పదియా, పదిహేనా? సరి. C, పది నుండి పదిహేను వరకు, మీరు ఎక్కడున్నాగాని, మీరు లేచి నిలబడి మరియు లోపలికి రాగలిగితే చాలు. ఏమంటున్నారు? హహ్? మంచిది. పిదప, C, పదిహేను నుండి ఇరవై వరకు. C, పదిహేను నుండి ఇరవై వరకు రానివ్వండి. దాంతో ఇంకా పదిమంది అవుతారు. మనము చూస్తున్నాము...వారు వరుసలో నిలబడుచున్న చోట, వారు—వారు గుంపులుగా కాకుండా మీరు చూడండి—చూడండి. మరియు మనము...మంచిది.

149 ఇప్పుడు మీ పూర్తి ఏకాగ్రతతో నేను చెప్పేది వినండి; మనము ఎక్కువసేపు ఉండము. అయితే, ఇప్పుడు, ఎటువంటి ఒక ఘడియ, ఎటువంటి ఒక సమయమైయున్నది కదా! ప్రతి ఒక్కరూ ప్రభువును ప్రేమించగలిగితే బాగుండునని నేను—నేను కోరుచున్నాను. మనమందరమూ ఈ నిమిషముయొక్క సామర్థ్యతను గ్రహించడానికి ఆ స్థానమునకు రాగలిగితే బాగుండునని నేను—నేను కోరుచున్నాను. మనము దానిని ప్రయత్నిద్దాం. కేవలం మీ ఏకాగ్రతను నాపై ఉంచండి.

150 మనము—మనము ఇక్కడ ఏమి చేయుటకు ప్రయత్నిస్తున్నాము? మనము దేవుని వాక్యమును ఒక పరీక్షగుండా తీసుకెళ్తున్నాము. ఏలీయా అదే చేశాడు, దానిని చేయుటకు తాను దేవుని యొద్దనుండి పంపబడ్డాడని అతడు తెలుసుకున్న తరువాత ఆ పర్వతము మీదకు నడుచివెళ్ళాడు. అతడు ఇట్లన్నాడు, “ఇప్పుడు ఎవరు దేవుడన్నది మనము ఋజువు చేద్దాము, ఏ దేవుడు అగ్నిని పంపుటచేత ప్రత్యుత్తరమిస్తాడో ఆయనే దేవుడని నిశ్చయించుదాము.”

151 మరియు ఆ అన్యులు కోసుకొనుచు, ఓ, ఇట్లన్నారు “మంచిది, నిశ్చయంగా, లేదు...” అగ్ని కురవబోవడంలేదని ఆ—ఆ అన్యులకు తెలుసు, కావున వారు కేకలు వేస్తూ మరియు ఆ విధంగా చేస్తూ ఉన్నారు.

152 అయితే అది కురియబోవుచున్నదని ఏలీయాకు తెలుసు, ఎందుకనగా అతడు ప్రభువు యొద్దనుండి ఒక దర్శనమును పొందుకున్నాడు.

మీరు ఇట్లనవచ్చును, “అతడు ఒక దర్శనమును పొందుకున్నాడా?”

153 అవును, అయ్యా! అతడు సమస్తమును క్రమములో పెట్టించిన తరువాత, అతడు ఇట్లన్నాడు, “ప్రభువా, దీనంతటినీ నీ ఆజ్ఞ చొప్పున చేశాను.” మరియు అప్పుడు అగ్ని కురవడం ప్రారంభమైనది. దేవునియొక్క వాక్యమును అక్షరాలా జరిగించినప్పుడు, ఆ మిగతాదానిని చూసుకోవడం దేవుని పనియైయున్నది. ఆయన కేవలం దానిని అక్కడ పెట్టమని నిన్ను అడుగుతాడు. మరియు దానిని అక్కడ పెట్టుటకు మీరు పిలువబడ్డారన్న నిశ్చయతను కలిగియుండండి. చూశారా? మరియు మీరు పిలువబడినట్లైతే, ఆ మిగతాదాని సంగతి ఆయన చూసుకుంటాడు.

154 ఇప్పుడు, నేను ప్రార్థనచేసేవారు ఇక్కడ ఈ వరుసలోనుండి వస్తుంటారు... ఇప్పుడు, మంచిది, వరుసను ఆరంభించుటకు, సరి, మీరు ఇప్పుడు గోడ దగ్గర వరకూ వెళ్ళిపోయారు. ఇప్పుడు, మొదట, కనీసం ఇక్కడ భవనంలో ఎక్కడైనా, కొంతమంది...

వ్యాధిగ్రస్తులుగా ఉండి ఒక ప్రార్థనా కార్డును కలిగిలేనివారు ఎంతమంది ఉన్నారు, మీ చేయి పైకెత్తండి. చూడండి, అంతటా ఉన్నారు. ఇప్పుడు, మన ప్రభువు-‐-మరియు ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నట్లైతే, ఆయన చేస్తాడని నేను నమ్ముతున్నాను. ఆయన ప్రార్థనా వరుసలను నిర్వహించాడు. ప్రజలు పెద్ద వరుసలో, బహుజనసమూహంగా ఆయన వద్దకు వచ్చారు. ఆయన వారిని ముట్టి, వారిని ఆశీర్వదించాడు. పిదప ఆయన ఒకసారి నిలిచి మరియు ఇట్లన్నాడు, "నన్ను ముట్టినది ఎవరు?" వెనుకకు తిరిగి, ఆమె ఆయనను ఎందుకొరకు ముట్టినదో అని ఒక స్త్రీతో చెప్పాడు; మరియు ఆమె రక్తస్రావము నిలిచిపోయినదని, ఆమె విశ్వాసము ఆమెను స్వస్థపరచినదని ఆమెతో చెప్పాడు.

155 ఆమె తిరిగి, "సరే, ప్రభువా, నాకు తెలియదు, ఎంతో కాలంగా నేను దీనిని కలిగియున్నాను" అని చెప్పినయెడల ఏమిటీ? అది జరిగియుండేది కాదు. కాదు, అది జరిగియుండేది కాదు. కాదు.

156 ఆయన ఆ సురోఫెనికయ స్త్రీతో, "నీవు ఈ మాట చెప్పినందున, నీ కుమార్తె, ఆమెలోనుండి దయ్యము వెళ్ళిపోయినది," అని చెప్పియుండగా, మరియు ఆమె, "సరి, ఇప్పుడు, ప్రభువా, నీవు దానిని *ఈ* విధంగా చేయాలని నేను——నేను కోరాను" అని ప్రత్యుత్తరమిచ్చియుంటే ఏమిటి? ఆ——ఆ దయ్యము ఇంకనూ ఆ అమ్మాయిలోనే ఉండియుండేది. అయితే ఆమె తన కుమార్తెను ఏ విధంగా కనుగొంటుందని ఆయన చెప్పాడో ఆమె తనను ఆ విధంగానే కనుగొనుటకు ఆశించినది.

157 ఇప్పుడు, ఆయన మనతో ఇట్లు చెప్పాడు, "మీరు నమ్మగలిగితే! మీరు ఈ కొండతో, 'కదలిపొమ్ము,' అని చెప్పి మరియు మీ హృదయంలో సందేహింపక, మీరు చెప్పినది జరుగునని మీరు నమ్మినయెడల, అది జరుగును. మీరు ప్రార్థించినప్పుడు, మీరు దానిని పొందుకున్నారని నమ్మండి, అది మీకు అనుగ్రహించబడును." ఎటువంటి ఒక వాగ్దానము కదా!

158 ఇప్పుడు సామాజిక సువార్తను బోధించే వ్యక్తి అదంతా నమ్మడు. అతడు గడప యొద్దకు నడిచి వచ్చి, లోపలకు చూసి, లేదా అక్కడ నిలబడి, మరియు, "మంచిది, కేవలం మరొక పరిశుద్ధ గుండ్రాళ్ళ గుంపు," అని అంటాడు మరియు వెళ్ళిపోతాడు. చూశారా? అయితే ఇది దాచబడిన ఆహారమని అతనికి తెలియదు. అతనికి మరుగుచేయబడిన ఆ రహస్యమైనది ఇదేనని అతనికి తెలియదు. అది అతనికి తెలియదు. అది——అది——అది దయనీయమైన విషయము, దిగంబరిగా, దిక్కుమాలినదానిగా, గ్రుడ్డిదానిగా ఉండి, మరియు దానిని ఎరుగకయున్న ఒక మనస్సు. చూశారా? అది ఒక బాధకరమైన విషయమైయున్నది.

159 ఓ దేవా, ముందే నన్ను చనిపోనిమ్ము కానీ, నన్ను ఎన్నడూ ఆ విధంగా అవ్వనీయకుము. దానిని చేయుటకంటె నేను చనిపోతాను (అవును, అయ్యా). మనలో ప్రతి ఒక్కరూ, అలాగే కోరతారని నేను అనుకుంటున్నాను, మనము కోరమా?

160 అయితే, ఇప్పుడు, అంత్య దినములలో దేవుడు మనకు ఈ కార్యములను

వాగ్దానము చేశాడు. యేసుక్రీస్తు క్రిందకు దిగివచ్చి తనకుతానుగా మానవ శరీరములో ఆయన సొదొమ వద్ద ఏ విధంగా చేసాడో ఆయన దానినే అనుసరించి చేస్తాడని, మలాకీ 4 లో చెప్పబడినది. అది నిజము. మరియు లోకము సొదొమ స్థితిలో ఉంటుందని చెప్పబడినది. మరియు ఇట్లు చెప్పబడినది, "అప్పటిలాగానే, మనుష్యకుమారుడు ఆ దినమున బయలుపరచుకుంటాడు." చూడండి, ఈ వాగ్దాన కుమారుడు వచ్చుటకుముందు, మనుష్యుని రూపములో క్రిందకు దిగివచ్చిన ఈ మనుష్యుడు, అబ్రాహాముచేత "ఎలోహీం" అని పిలువబడినాడు. అదేమైయున్నదో చూడండి, అది దేవుడు అని అబ్రాహాము చెప్పాడు. మరియు ముగ్గురు మనుష్యులు అతని యొద్దకు వచ్చారని, ప్రయాణము వలన వారి వస్త్రములు దుమ్ముపట్టియున్నవని, కూర్చొని మరియు మనుష్యులవలె భోజనము చేసారని బైబిలు చెప్పినది. మరియు యేసు ఇట్లన్నాడు, "సరిగ్గా లోకము సొదొమ స్థితిలోనికి వెళ్ళిన సమయములో, అప్పుడు మనుష్యకుమారుడు మరలా తననుతాను బయలుపరచుకుంటాడు." దేవుని కుమారుడు కాదు, మనుష్యకుమారుడు, చూడండి, తననుతాను బయలుపరచుకుంటాడు.

161 ఇప్పుడు ఆ చివరి ప్రవక్త చెప్పినదానితో దీనిని గుర్తుపెట్టుకోండి, "ఇదిగో, నేను ప్రవక్తయైన ఏలీయాను మీ యొద్దకు పంపుదును, అతడు ఆ—— ఆ పిల్లల హృదయములను తండ్రుల తట్టు త్రిప్పును." చూశారా? వారిని తిరిగి బైబిలు యొద్దకు తీసికొనిరావడానికి ఒక వర్తమానము, మరియు ఆ దినమున మనుష్యకుమారుడు తననుతాను బయలుపరచుకుంటాడు. మరియు చివరి సంఘకాలముయొక్క ఏడవ దూత బూర ధ్వనించునప్పుడు, ఆ దినమున, దేవునియొక్క మర్మములు బయలుపరచబడతాయి. ఏడు ముద్రలు తెరువబడతాయి. ఈ సంఘములన్నియు మరియు అట్టి సంగతులు, అవి ఎలా సంభవించినవి, మరియు ఏమి-...ఎలా, ఏమి జరిగినది అనుదానిని గూర్చిన మర్మములు తెరువబడతాయి.

162 చూడండి, అది వారికి తెలియదు. యేసు ఇట్లన్నాడు, "గ్రుడ్డి పరిసయ్యులారా!" ఇట్లన్నాడు, "గ్రుడ్డివాడు గ్రుడ్డివానికి త్రోవచూపినయెడల, వారిద్దరు గుంటలో పడరా?" చూడండి, ఆ ప్రజలు దానిని చూడకపోవడానికి కారణము అదేయైయున్నది.

163 దాని మర్మమేదనగా, ఆ ముద్రలు, ఆ సంఘములలో ప్రతి ఒక్కటి ఒక సంస్థను తయారు చేసి, మరియు దానిలో చేరినవి, మరియు అది దేవునియెదుట తప్పుడుగా ఉన్నటువంటి రహస్య కార్యములలో అది ఒకటైయున్నది. డాక్టర్ లీ, మీరు దానిని చూస్తున్నారా? చూడండి, గమనించండి. అది అట్లున్నది. అక్కడున్న విషయం సరిగ్గా అదేయైయున్నది. అది ఆ రహస్యములలో ఒకటైయున్నది. వారు సంస్థాగతమైపోయి మరియు, చూడండి, పూర్తిగా దేవునియొక్క చిత్తము నుండి బయటకు వెళ్ళిపోయారు. మరియు అది చివరి దినాలలో బహిర్గతం చేయబడుతుంది, మరియు ప్రజలను, ఒక మతాచారము వద్దకో లేదా ఒక సంఘశాఖ వద్దకో కాదు గాని, తిరిగి సత్య వాక్యమునొద్దకు నడిపిస్తుంది. మరియు సత్య వాక్యము ఒక ఫలానా గుంపు ప్రజల వద్దకు వస్తుంది, మరియు మనుష్యకుమారుడు, "నిన్నా, నేడు, మరియు నిరంతరం ఒక్కటేరీతిగా ఉన్నాడని" వారి మధ్యలో తననుతాను బయలుపరచుకుంటాడు.

164 ఓ, మై! ఓ, నేను దానిని ప్రేమిస్తున్నాను. నేను—నేను ఆయనను పొగడటానికి ఇష్టపడతాను. ప్రజల యెదుట ఆయనను గొప్పచేయుటకు నేను ఇష్టపడతాను. నేను ఆయనను గొప్ప చేయవలసిన అవసరంలేదు; ఆయన ముందే గొప్పవాడైయున్నాడు. ఆయన ఎంత ఎత్తున ఉన్నాడంటే మీరు ఆయన మీదుగా వెళ్ళలేరు, ఎంత లోతుగా ఉన్నాడంటే మీరు ఆయన క్రిందనుండి వెళ్ళలేరు, ఎంత విశాలముగా ఉన్నాడంటే మీరు ఆయనను చుట్టి రాలేరు, మరి అయిననూ మీరు ఆయన కొరకు మీ హృదయములో చోటును కలిగియుంటారు. మీరు ఆయనను స్వీకరించరా? మన ప్రభువు ఎంత అద్భుతమైనవాడు కదా! మంచిది.

165 మనమిప్పుడు, ప్రతి ఒక్కరము ఎంతో మౌనంగా ఉందాము. ఇప్పుడు, మనము దీని గురించి మాట్లాడుకున్నాము. మరియు ఇప్పుడు దానిని గూర్చిన విషయము ఏమిటంటే, అది సత్యమేనా? ఇప్పుడు, ఇక్కడ కొందరు అపరిచితులు ఉండవచ్చును. నేను మీతో-‐-ఇట్లనవచ్చును, క్రీస్తు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నట్లైతే, ఈ నిమిషములో ఆయన ఏమి చేస్తాడు? ఆయన ఇంతకుముందు ఇక్కడ ఉన్నప్పుడు ఆయన ఏమి చేసాడో ఆయన దానినే చేస్తాడు. అది నిజమేనా? ప్రజలయొక్క విశ్వాసము ఆయన వస్త్రమును తాకుతుంది, మరియు ఆయన తిరుగుతాడు. బావి యొద్ద స్త్రీ విషయంలో ఆయన చేసినట్లే, మరియు ఇతర స్థలాలలో ఆయన చేసినట్లే చేస్తాడు, మరియు ఆయన వారి తలంపులను ఎరిగినాడు.

ఇప్పుడు, మీరు ఇట్లనవచ్చును, "ఆయన నన్ను స్వస్థపరచగలడా?"

166 ఆయన ఇదివరకే దానిని చేసాడని ఆయనయొక్క వాక్యము చెప్పినది. అయితే దానిలోని విషయమేదనగా, ఆయన ఇక్కడ ఉన్నాడని తననుతాను తెలియజేసికొనుటకైయున్నది.

167 ఇప్పుడు, ఒక భౌతికమైన దేహములో ఆయన మనకు ప్రత్యక్షమై, చూడటానికి సరిగ్గా హాఫ్మెన్ గీసినట్టి ముప్పై-మూడేండ్ల వయస్సుగల క్రీస్తుయొక్క శిరస్సు వలె ఉండి, మరియు ఆయన చేతిలోనుండి రక్తము కారుచు, మరియు ఆ విధంగా ఉండి, ఆయన మీదుగా మొత్తం మేకుల గాయాలు ఉంటే, నేను దానిని స్వీకరించను. లేదు, లేదు. లేదు, లేదు. ఆయన, స్వయంగా తానే వచ్చినప్పుడు, "ప్రతి నేత్రము ఆయనను చూచును, ప్రతి నాలుక ఆయనను ఒప్పుకొనును; మరియు మెరుపు తూర్పున పుట్టి పడమటివరకు ఏలాగు కనబడునో అది ఆలాగున ఉండును." చూశారా? ఈ మతవ్యవస్థలను మరియు మతశాఖలను మేము నమ్మము. దేవుడు వాక్యమైయున్నాడని మేము నమ్ముతాము.

168 అయితే ఆయన నీ శరీరమును మరియు నా శరీరమును తీసికొనుట ద్వారా ఆయన తననుతాను రూపుదాల్చుకుంటాడు, మరియు నీకు వరములను ఇస్తాడు, నాకు వరములను ఇస్తాడు, మరియు ఈ వరముల ద్వారా ఆయన తననుతాను తెలియజేసుకుంటాడు. అదే రహస్యమైన ఆహారము. ఆయన నా ద్వారా తననుతాను ఎంతగా తెలియజేసుకున్నప్పటికినీ, మీరు దానిని నమ్మవలసియున్నది, దానిని నమ్ముటకు, మీరు కూడా, విశ్వాసము అనే వరమును కలిగియుండవలసియున్నారు. మీరు దానిని నమ్ముచున్నారా? [సంఘము "ఆమేన్," అని చెప్పుచున్నది.—సంపా.] మరియు ఇప్పుడు ఆయన ఆ విధంగా

తననుతాను ప్రత్యక్షపరచుకుంటే, మీరు ఆయనను నమ్ముతారా? ["ఆమేన్."] మీ హృదయమంతటితో, మీరు ఆయనను నమ్ముతారా? ఓ, ఎంత అద్భుతమో, కేవలం ఆయనపై వేచియుండటం, కేవలం ఆయన ఏమి చెప్తాడని చూచుటకు వేచియుండటం.

169 ఇక్కడ ఒక పురుషుడు నిలబడియున్నాడు. నాకు తెలిసినంతవరకు, నా జీవితంలో నేను అతణ్ణి ఎన్నడూ చూడలేదు. మంచి, దృఢమైన, ఆరోగ్యవంతంగా ఉన్న ఒక వ్యక్తివలె కనబడుచున్నాడు, మరియు బహుశా అతడు అట్లేయుండవచ్చును, నాకు——నాకు——నాకు తెలియదు. అయితే అతడు ఇక్కడ నిలబడియున్నాడు. ఇప్పుడు, నేను వెళ్ళి ఆ వ్యక్తి మీద చేతులుంచి ప్రార్థన చేయవచ్చును, అతడు దానిని నమ్ముచున్నాడా అని అతణ్ణి అడుగవచ్చును. అతడిక్కడ నిలబడి మరియు, "ఫలానా-*మరియు*-ఫలానా విషయము కొరకై నీవు ప్రార్థించాలని నేను——నేను——నేను కోరుచున్నాను. మరియు నాకు——నాకు చదునైన పాదములున్నవి. నాకు ఎల్లప్పుడూ, తలనొప్పి ఉంటుంది. నాకు కడుపులో అల్సరు పుండ్లున్నవి," అని లేదా అటువంటిదేదో నాకు చెప్పవచ్చును. అతడు——అతడు, నాకు తెలియదు. అతడు వాటిలో ఏదైనా చెప్పవచ్చును.

170 నేను ఇట్లంటాను, "అయ్యా, సహోదరుడా, మంచిది. నేను నీ మీద నా చేతులనుంచి మరియు నీ కొరకు ప్రార్థన చేస్తాను." అది ఖచ్చితంగా బాగుంటుంది. కాలమంతటిగుండా మనము సరిగా అట్లే చేసాము. అది నిజమేనా?

171 అయితే, గుర్తుంచుకోండి, సరిగ్గా ఆయన రాకడయొక్క సమయంలో అది భిన్నముగా ఉంటుందని, సొదొమ దినములలో ఉన్నట్లుగా ఉంటుందని యేసు చెప్పాడు. మరియు అక్కడికి వచ్చిన ఆ మనుష్యుడు, శారా ఉన్నటువంటి ఆ గుడారమువైపు తన వీపును త్రిప్పుకున్నవాడైయ్యుండి, మరియు ఆయన ఇట్లన్నాడు, ("అబ్రాము" కాదు, ఇప్పుడు) "అబ్రాహాము."

172 చూడండి, ఆ ముందు రోజు వరకు, అతడు అబ్రాముగా ఉన్నాడు. అయితే అతనికొక దర్శనం వచ్చినది, మరియు ప్రభువు అతనితో ఇట్లు చెప్పాడు, "నేను నీ పేరును మార్చబోవుచున్నాను."

173 మరియు ఇదిగో ఇక్కడ ప్రభువు, తానే, ఒక మానవ రూపంలో ఉన్నాడు, తినుచు మరియు త్రాగుచు అతనితో ఉన్నాడు. ఇట్లన్నాడు, "అబ్రాహామా, నీ భార్యయైన శారా ఎక్కడ?" శా-రా-యి కాదు; శా-రా.

అతడు ఇట్లు చెప్పాడు, "ఆమె, నీ వెనుకనున్న గుడారములో ఉన్నది."

174 ఇట్లన్నాడు, "ఇరవై-ఐదు సంవత్సరాల క్రితం నేను చేసిన వాగ్దాన ప్రకారంగా, నేను నిన్ను దర్శించబోవుచున్నాను."

175 మరియు శారా తనలో తాను నవ్వుకున్నది. ఆయన ఇట్లన్నాడు, "'ఈ సంగతులుఎలాగు జరుగును?' అని చెప్తూ, సరిగ్గా ఇప్పుడే, శారా గుడారములో నవ్వినది" అహ-హహ్. "దేవునికి అసాధ్యమైనది ఏదైనా ఉన్నదా?" చూశారా? ఏదీ లేదు. లేదు, అయ్యా.

176 ఇప్పుడు ఆయన ఇట్లు చెప్పాడు, యేసు దానిని వాగ్దానము చేశాడు, "ఆయన, ఆ మనుష్యకుమారుడు," ఆయన వాక్యమైయున్నాడు, (మీరు దానిని నమ్ముచున్నారా?) "అంత్యదినములలో వచ్చి మరియు ప్రపంచము సొదొమ

గొొమొఱ్ఱవలె ఉన్న కాలములో తననుతాను బయలుపరచుకుంటాడు.” అది నిజమని మీరు నమ్ముచున్నారా?

177 మనము ఒక ప్రార్థనను చేయుటకుముందు, బయట అక్కడున్న మీలో కొందరు ప్రార్థించి మరియు మనుష్యకుమారుడు ఇంకను నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడో లేదో చూడండి. ఆయన అట్లున్నాడో లేదో అడగండి, ఇట్లు చెప్పండి, “ప్రభువా, ఆ మనుష్యునికి నేను తెలియదు, అయితే నీవు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నవాడవని నాకు తెలుసు,” ఆయన మీకు దానిని చెప్తాడేమో చూడండి.

అవును, అయ్యా. ఇప్పుడు కేవలం ఒక క్షణం మీ తలను పైకెత్తండి.

178 అది నా వెనుక ఉన్నది. అది ఒక చిన్న బిడ్డ. ఇప్పుడే అది జ్వరంతో మండిపోతున్నది. అది ఒక చిన్న అమ్మాయి అయ్యున్నది. నీవు ఈ పట్టణము వెలుపటనుండి వచ్చావు. ఆ చిన్న బిడ్డకు కడుపు సమస్య ఉన్నది. అది పోయినది. కేవలం నమ్మండి.

179 ఇప్పుడు, ఆయన చేస్తానని చెప్పినది అదేనా? ఆ వ్యక్తిని నా జీవితంలో నేను ఎన్నడూ చూడలేదు. పరలోకమందున్న దేవునికి అది తెలుసు.

180 ఇక్కడున్న ఈ పురుషుడు, ఇతడెంతో బలంగాను, ఆరోగ్యవంతముగాను కనిపిస్తున్నాడు. అయితే అక్కడ అతనిపై ఉన్న ఆ నీడను చూస్తున్నారా? దాని భావము ఏమిటనగా, దేవుడతనికి సహాయం చేస్తే తప్ప అతడిక్కడ ఎంతో కాలం ఉండడు. అతనికి క్యాన్సర్ ఉన్నది. అది నీ ఊపిరితిత్తిలో ఉన్నది.

ఇప్పుడు, మనుష్యకుమారుడు ఇక్కడ ఉన్నాడు.

ఇతడు ఒక చిన్న అబ్బాయి గురించి, ఒక చిన్న బిడ్డ గురించి అతని హృదయములో భారమును కలిగియున్నాడు. అది నిజమేనా? ఆ బిడ్డలో సమస్య ఏమిటో దేవుడు నాకు చెప్పగలడని నీవు నమ్ముచున్నావా? [ఆ సహోదరుడు ఇట్లన్నాడు, “ఆయన చెప్పగలడని నాకు తెలుసు.”—సంపా.] ఆయన చెప్పగలడు. మూర్ఛ రోగములో ఒక విధమైనట్టి స్పృహకోల్పోయి పడిపోవడమువంటివి అతనికి జరుగుతుంటాయి. ఈ మధ్యనే అతనికి ఒకసారి జరిగినది. [“ఈ ఉదయం.”] అది నిజము, ఈ ఉదయమే. మరియు ఆ బిడ్డ బాగవుతాడని, ఆ బిడ్డను పెంచుటకు నీవు బ్రతుకబోవుచున్నావని నీవు నమ్ముచున్నావా?

181 చార్లీ కాక్స్ ఎక్కడ ఉన్నాడు? అతడెక్కడ ఉన్నాడు? చార్లీ, నీవు ఎక్కడ ఉన్నావు? ఈ రాత్రి అతడు ఇక్కడ ఉన్నాడని నేను అనుకున్నాను. చార్లీ, ఇక్కడా. గ్యారీ, నీవు ఎక్కడున్నావు? ల్యారీ, అతడు ఇక్కడున్నాడా? అతనియొక్క చిన్న బిడ్డకు కూడా ఇదే ఉండినది, సరిగ్గా ఇదే ఉండినది. ల్యారీ, నీవు ఎక్కడ ఉన్నావు? ఒక్క నిమిషము ఇక్కడకు రమ్ము. మంచిది, నీవు వచ్చావు. ఇక్కడున్న ఈ చిన్న అబ్బాయికి కూడా సరిగ్గా అదే ఉండినది. అతని తల్లి మరియు తండ్రి నాకు మంచి స్నేహితులు. సంవత్సరాల క్రితం నేనక్కడ ఉన్నాను, మరియు ఈ చిన్న బిడ్డ స్పృహకోల్పోయేవాడు, కళ్ళుతిరిగి, స్పృహకోల్పోయి పడిపోయేవాడు. అది మూర్ఛ వ్యాధియైయున్నది. ఈ చిన్న బిడ్డ మీద నేను దానిని కనుగొని, అతణ్ణి స్వస్థపరచమని దేవుడిని అడిగాను. అప్పటినుండి అది అతనికి ఒక్కసారి కూడా

రాలేదు. అది అతని తండ్రి; అతని తల్లి ఇక్కడే ఎక్కడో కూర్చొనియున్నది; మరియు ఇదిగో ఈ చిన్న బిడ్డ, స్వయంగా తానే ఇక్కడున్నాడు.

182 ఇప్పుడు అయ్యా, నీవు నమ్ముచున్నావా? (ధన్యవాదములు, ల్యారీ.) అయ్యా, నీవు నమ్ముచున్నావా? పరలోకపు దేవుడు అదే విషయాన్ని నీకు అనుగ్రహించునుగాక, మరియు ఆ బిడ్డను పెంచుటకు నీవు జీవించుదువు గాక. దేవుడు నిన్ను దీవించును గాక.

మనము ప్రార్థన చేద్దాము.

183 ప్రియమైన దేవా, అతనికి సహాయము చేయుము. నీ కృపా కనికరములు అతనిపై ఉండి మరియు అతణ్ణి ఆశీర్వదిస్తాయని నేను ప్రార్థించుచున్నాను. యేసు నామములో.

184 ఇప్పుడు సంతోషంగా, లూసియానాకు తిరిగి వెళ్ళు, అతడిని బట్టి దేవుని స్తుతించుము.

185 ఓ, అవును, అతడు లూసియానా నుండి వచ్చాడు, ఖచ్చితంగా, చార్లెస్ సరస్సు దగ్గరైయున్నది. నిజము. చూడండి, నేను ఇప్పుడు మీ తలంపులను పట్టుకోగలుగుచున్నాను. దేవునికి స్తుతి కలుగును గాక!

186 మంచిది, నీవు ఒక——ఒక మంచి సంగతికొరకు అడుగుచున్నావు, నీవు ఒక బిడ్డను కావాలనుకుంటున్నావు. నీకు ఇదివరకే పిల్లలున్నారు, ఇద్దరు పిల్లలున్నారు, కానీ నీవు మరొకరు కావాలని కోరుచున్నావు. నా సహోదరీ, పరలోకపు దేవుడు దానిని నీకు అనుగ్రహించును గాక. ఇక్కడకు రమ్ము, నేను కేవలం చేతులుంచగోరుతున్నాను.

187 ప్రియమైన దేవా, ఈ స్త్రీయొక్క హృదయవాంఛను ఆమెకు దయచేయుము, ఎందుకంటే అది ఒక యోగ్యమైన కారణమైయున్నది. యేసు నామములో. ఆమేన్.

ఇప్పుడు వెళ్ళి బిడ్డను పొందుకో.

188 దేవుడు ఒక మంచి దేవుడైయున్నాడు. నీవు దానిని నమ్ముచున్నావా? మనకు ఏమి అవసరమైయున్నదో అదంతా ఆయనకు తెలుసు. మనము నమ్మినట్లైతే ఆయన మన ప్రతి అవసరతను మనకు సమకూర్చుతాడు. ఆయన ఇట్లన్నాడు, "మీరు నమ్మగలిగితే!"

189 నేను ఎక్కడో నీతో కరచాలనము చేశాను. అదెక్కడో నాకు గుర్తులేదు కానీ, ఎక్కడో నేను నీతో కరచాలనం చేశాను. నాకు సరిగ్గా జ్ఞాపకము లేదు, అయితే మనము ఎక్కడో ఉన్నాము, ఈ రోజు ఎక్కడో ఉన్నాము, అయితే అదెక్కడో నాకు తెలియదు. అయితే దాని గురించి మాట్లాడుటకు, మనము ఇక్కడ లేము. మాట్లాడుటకు, లేదా ప్రార్థన చేయుటకు, నన్ను ఇంకొకరి కొరకు ప్రార్థన చేయమని కోరడానికి నీవు ఇక్కడున్నావు. అది నిజము. అతడిక్కడ లేడు. అతడు జార్జియాలో, వ్యాధితో ఉన్నాడు. అతడు భౌతికంగా వ్యాధితో ఉండటం మాత్రమే కాదు గాని, అతడు ఆత్మసంబంధముగాను జబ్బుతోనున్నాడు; అతడు నీ బంధువైయున్నాడు. నీవు అతని కొరకు నిలబడ్డావు గనుక దేవుడు దీని గురించి జాగ్రత్త వహిస్తాడని నీవు నమ్ముచున్నావా? నీవు నమ్ముచున్నావా? ఇక్కడకు రమ్ము, మనము కలిసి ప్రార్థిద్దాము.

190 ప్రియమైన దేవా, ఈ మనుష్యుడు వెళ్ళి మరియు ఆ వ్యక్తి దేవునికొరకు ఏడుస్తూ ఉండుటను కనుగొనునట్లు, అతనియొక్క హృదయ కోరికను అతనికి దయచేయుము. యేసు నామములో నేను దానిని అడుగుచున్నాను. ఆమేన్.

దేవుడు నిన్ను దీవించును గాక. సందేహించవద్దు. నీ హృదయమంతటితో నమ్ము.

191 ఏలాగున్నారు? అప్పుడు నీతో కరచాలనము చేయుటకై నేను కావాలని నీ చెయ్యి అందుకోకపోవడం కాదు, నీవు నీ చెయ్యిని చాపినప్పుడు, నేను ఒకదానిని గమనించుచున్నాను. అది చాలా చీకటిగా, నల్లగా ఉన్నట్టి ఒక ఛాయయైయున్నది. కారణము అదే. నేను నీ చెయ్యి పట్టుకుంటే, దానిని ఆ విధంగానే కనుగొంటానని నాకు తెలుసు, చూడండి. అయితే అది క్యాన్సర్ అయ్యున్నది. దానిని దేవుడు కదిలించివేయగలడని నీవు నమ్ముచున్నావా? అది, నీ ఎడమప్రక్క రొమ్ముపైన ఉన్నది. తిరిగి క్యాలిఫోర్నియాకు వెళ్ళి నీవు బాగైనందుకు ప్రభువును స్తుతించాలని కోరుచున్నావు, నీవు కోరడంలేదా? నా భావమేమిటో గ్రహిస్తున్నావా? మనము ప్రార్థించుకుందాం.

192 ప్రియమైన దేవా, ఇప్పుడు ఇక్కడ ఉన్నవాడైనట్టి, యేసుక్రీస్తు నామములో; పిల్లలు దేవుని రొట్టెను తినుచుండగా, ఈ బిడ్డ కూడా విశ్వాసమును ఆనందించును గాక, అతని స్వస్థత కొరకు, ఆయన ఇప్పుడు అతనికి ఇచ్చునట్టి దేవునియొక్క రొట్టెను ఆనందించును గాక. యేసు నామములో, అతడు వెళ్ళి బాగవును గాక. ఆమేన్.

సహోదరుడా, దేవుడు నిన్ను దీవించును గాక. నీ హృదయమంతటితో నమ్ముము.

ఎలాగున్నారు?

193 ఇది ఒక అద్భుతమైన సమయము కాదా? ఒక గౌరవప్రధమైన భయము ప్రజలపైకి దిగివచ్చినట్లుగా కనిపిస్తుంది. లేదా, నా చెవులకు, అది ఎలా వినిపిస్తుందంటే, ఏదో "ఫ్యూ!" అంటూ వెళ్ళుచున్నట్లు ఉన్నది. కేవలం ఇలా, "ఫ్యూ," అన్నట్లు అటువంటి ఒక శబ్దము చేయుచున్నది, చూడండి. అది పిల్ల రొట్టెయైయున్నది. చూశారా? అది మీది. అది మీ కొరకేయైయున్నది. అది నా కొరకు కాదు; అది మీ కొరకేయైయున్నది. సరిగ్గా ఇప్పుడు ఈ సమయములో, నేను ఎంతో కృతజ్ఞుడనైయున్నాను, నేను---నాకు తెలిసినంతవరకు, నేను బాగానే ఉన్నాను; అయితే నాకు అవసరమున్నప్పుడు, అది నా కొరకును రొట్టెయైయున్నది. అది మీ కొరకు రొట్టెయైయున్నది. అది ప్రోత్సాహమైయున్నది. అసలు వ్యాధియేలేని మీకు చెప్పుచున్నాను, అది మన హృదయములను దేవుని యెదుట ఉప్పొంగజేస్తుంది.

194 ఆయన చేస్తానని చెప్పిన ఇది, సరిగ్గా తగిన ఋతువులో జరుగుచున్నది, "మరియు సొదొమ దినములలో జరిగినట్లు, మనుష్యకుమారుని రాకడలో జరుగును, మనుష్యకుమారుడు ప్రత్యక్షపరచబడునప్పుడు అట్లే జరుగును." చూశారా? "మరియు, ఇదిగో, యెహోవా నియమించిన ఆ భయంకరమైన మహాదినము రాకమునుపు నేను ప్రవక్తయగు ఏలీయాను మీయొద్దకు

పంపుదును. అతడు ప్రజల హృదయములను తండ్రి తట్టుకు త్రిప్పును." చూశారా? చూశారా?

195 "మరియు పిదప నీతిమంతులు, ఆ—ఆ దుర్మార్గుల ధూళిమీద నడిచివెళ్తారు." కొలిమి కాలునట్లు వారు కాలుతారు, చూడండి, భూమి అట్లు కాలును. అది జరుగబోవుచున్నదని మనము చూస్తున్నాము. మరియు అగ్నిపర్వతాలు భూమి మీదంటతా వ్యాపిస్తాయి, మరియు ఆకాశములు అగ్నితో రగులుకుంటాయి.

ఓ యుగముల బండా, ఇప్పుడును మరియు అప్పుడును, నా మీద కనికరము చూపుము.

196 నీవు ఎలాగున్నావు? సరే, ఒక విషయం, నీకు స్త్రీ సమస్య, స్త్రీ సంబంధమైన సమస్య ఉన్నది. ఇతరమైనవి కూడా ఉన్నవి. నీకు నరాల ఉద్రిక్తత ఉన్నది, సరిగ్గా నరాల ఉద్రిక్తత వచ్చే ఆ వయసులో ఉన్నావు. అన్ని విధములైన క్లిష్ట పరిస్థితులున్నవి. అయితే నీవు, ఒక కోరికను కూడా కలిగియున్నావు, అది పరిశుద్ధాత్మను పొందుకోవాలని యైయున్నది. అది నిజము. అది అదే. నీవు నమ్ముచున్నావా...నీవు సమస్తమును ఒప్పుకున్నావా? నేను నీ మీద చేతులుంచి దానిని చేయమని దేవుడిని అడిగితే, పరిశుద్ధాత్మ వస్తాడని నీవు నమ్ముచున్నావా? [ఆ సహోదరి "అవును," అని చెప్పుచున్నది.—సంపా.] నీవు దానిని నమ్ముచున్నావా? ["అవును, అయ్యా."] మనము ప్రార్థన చేద్దాము.

197 ప్రియమైన దేవా, అపొస్తలుల విధానములో, నేను ఈ స్త్రీపై నా చేతులుంచి, మరియు ఆమె పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుకోవాలని అడుగుచున్నాను. యేసుక్రీస్తు నామములో, ఆమె దానిని పొందుకొనును గాక. ఆమేన్.

198 దానిని సందేహించకు. అది నీకు చెందియున్నది, చూడండి. అది నీదైయున్నది. అది—అది పిల్లల రొట్టెయైయున్నది.

199 "స్త్రీ సంబంధమైన సమస్య" అని నేను చెప్పినప్పుడు నీకు ఒక వింతైన భావన కలిగినది, కాదా? ఎందుకనగా నీకు ఉన్నది అదేయైయున్నది. ఇప్పుడు, ఇప్పుడు నీవు బాగవుతావని నీవు నమ్ముచున్నావా? కేవలం ప్రభువుకు కృతజ్ఞతలు చెల్లిస్తూ, వెళ్ళు.

200 ఎలాగున్నావు? నీ హృదయమంతటితో నీవు నమ్ముచున్నావా? ఎంతో కాలం క్రితం నీవు తిన్నట్లే నీవు తినగలగబోవుచున్నావని నీవు నమ్ముచున్నావా? మంచిది. వెళ్ళి, "ప్రభువా, నీకు కృతజ్ఞతలు. నేను దానిని నమ్ముచున్నాను," అని చెప్పుము. ప్రభువుయొక్క సన్నిధి.

201 ఆ వెన్ను సమస్య నిన్ను విడిచి వెళ్ళబోవుచున్నదని మరియు నీవు బాగవ్వబోవుచున్నావని నీవు నమ్ముచున్నావా? మంచిది. "ప్రియమైన దేవా, నీకు కృతజ్ఞతలు," అని చెప్తూ, వెళ్ళుము, మరియు దేవుడు దానిని అనుగ్రహిస్తాడు.

202 నీవు బాగవుతావని, దేవుడు నిన్ను బాగుచేస్తాడని, మరియు నీవు ఏ కీళ్ళజబ్బును కలిగియుండక, బాగుగా ఆరోగ్యంగా ఉంటావని నీవు నమ్ముచున్నావా? నీవు దానిని నమ్ముచున్నావా? ఆయనకు కృతజ్ఞతలు చెల్లిస్తూ, వెళ్ళుము, ఇట్లు చెప్పుము, "ప్రభువా, నా హృదయమంతటితో నేను దానిని స్వీకరిస్తున్నాను, మరియు నేను దానిని నమ్ముచున్నాను."

అక్కడ ఉన్న మీరంతా దాని విషయమై ఏమని నమ్ముచున్నారు?

203 సరిగ్గా ఇక్కడున్న నీవు, అక్కడ సరిగ్గా నీ ప్రక్కనే కూర్చొనియున్న ఆ స్త్రీ పైన నీ చేతినుంచుము, ఉబ్బు నరాలు మరియు కీళ్ళవాపులు ఆమెను వదిలిపెడతాయని ఆమెతో చెప్పు. ఆమె ఎప్పుడైతే...?...

204 దేవుడు నిన్ను దీవించును గాక. నీవు బాగవుతావని నీవు నమ్ముచున్నావా? ఇంటికి వెళ్ళి మరియు బాగవ్వుము. దేవుడు నిన్ను దీవించును గాక. నీ మార్గమున వెళ్ళి, మరియు ఇట్లు చెప్పుము, "ప్రభువైన యేసూ, నీకు కృతజ్ఞతలు."

205 ఎలాగున్నావు? స్త్రీ సంబంధిత సమస్య నిన్ను కూడా విడిచిపెట్టబోతుందని, మరియు నీవు బాగవుతావని, నీవు నమ్ముచున్నావా? వెళ్ళి, మరియు ఇట్లు చెప్పుము, "ప్రభువా, నీకు కృతజ్ఞతలు."

206 ఎలాగున్నావు? ["మోకాలి గుజ్జు అరిగిపోయినది," అని ఆ సహోదరి చెప్పినది.—సంపా.] ఏమిటి, మై, మై! ["టాటెన్,"] నాకు నీ పేరు తెలుసు. నేను—నేను...["టాటెన్."] బ్యాప్టిస్టు సంఘానికి సంఘకాపరిగా ఉన్నప్పుడు నాకు తెలుసు. ["టాటెన్."] టాటెన్. ["డెల్లా టాటెన్."] సహోదరి డెల్లా టాటెన్. ఇప్పుడు నీవు వెన్ను సమస్యతో బాధపడుతున్నావు. ["అవును."] ఇప్పుడు, అంతా బాగవ్వబోతుంది. ఆయన నిన్ను బాగు చేయబోవుచున్నాడని నీవు నమ్ముచున్నావా? సంవత్సరాల క్రితం అక్కడ దిగువున ఆ మిల్టొన్ బ్యాప్టిస్టు సంఘములో ఏమి జరిగినదో నీకు జ్ఞాపకమున్నదా? ["అవును, నాకు అది గుర్తున్నది!"] ఈ రోజున కూడా ఆయన అదే దేవుడైయున్నాడు. నా సహోదరి, దేవుడు నిన్ను దీవించును గాక.

జార్జ్ రైట్, నీవు ఎక్కడున్నావు? నీకు జ్ఞాపకమున్నదా? మై, ఎలా...

నీవు నమ్ముచున్నావా, ఈ అభిషేకముతో, నేను నీ మీద నా చేతులుంచితే, నీవు బాగవుతావని నీవు నమ్ముచున్నావా? ఇక్కడికి రమ్ము. యేసుక్రీస్తు నామములో ఈమె స్వస్థపరచబడును గాక. ఆమేన్. విశ్వాసముంచుము!

సరే, మీరందరూ మీ పూర్ణ హృదయముతో నమ్ముచున్నారా?

207 ఇప్పుడు, ఆ స్త్రీని చూచుటకు, అది పాత కాలపు జ్ఞాపకాలను ఎంత బాగుగా జ్ఞాపకమునకు తెస్తున్నదో! ఆమె పేరు నాకు గుర్తురావడంలేదు, అయినను, నేను...[ఎవరో, "టాటెన్ " అని చెప్పుచున్నారు.—సంపా.] టాటెన్. టాటెన్, అది నిజం. ఓ, అవును, ఆమె కుమార్తె బెట్టీ. అవును. అది నిజము. అది ఖచ్చితంగా నిజము. నేను నా ఆధీనములో లేనని అనుకోకండి, నేను కొద్దిగా, మీకు తెలుసా, అది ఒక విధంగా...నేను దానిని వివరించలేను.

208 అయితే నీ వెన్నుసమస్య పోయినది, అమ్మా. వెళ్ళి, ప్రభువును స్తుతించి, మరియు ఇట్లు చెప్పుము, "ప్రభువా, నీకు కృతజ్ఞతలు."

209 నీ గుండె సమస్య కూడా బాగవుతుందని, నీవు నమ్ముచున్నావా? కేవలం వెళ్ళి, సంతోషించుము, మరియు "ప్రభువైన యేసూ, నీకు కృతజ్ఞతలు," అని చెప్పి, మరియు దానిని నమ్ముము. మంచిది. ఇప్పుడు విశ్వాసముంచుము. సందేహించవద్దు.

210 స్త్రీ, రండి. నీ హృదయమంతటితో నీవు నమ్ముచున్నావా? నీకు అనేక సమస్యలున్నవి. నీకు, వెన్ను సమస్య కూడా ఉన్నది. దేవుడు నిన్ను

స్వస్థపరచబోవుచున్నాడని నీవు నమ్ముచున్నావా? మంచిదే, సంతోషిస్తూ, వెళ్ళుము. అది, నీవు ఆ విధంగా అనుభూతిచెందునట్లు చేసేది ఆయనే. ప్రభువుకు కృతజ్ఞత చెల్లించు. సహోదరీ, దేవుడు నిన్ను దీవించును గాక.

211 హేయ్, బాబూ. దేవుడు ఆ బిడ్డయొక్క నరాల ఉద్రిక్తతను స్వస్థపరచబోవుచున్నాడని నీవు నమ్ముచున్నావా? నీవు దానిని నమ్ముచున్నావా? మంచిది. హేయ్, మిత్రమా, నన్ను నీతో కరచాలనం చేయనిమ్ము.

212 ప్రియమైన దేవా, ఈ చిన్నబిడ్డలో నుండి ఆ దుష్టమైనదానిని తీసివేయుము, మరియు అతడు బ్రతికి మరియు సాధారణముగా ఉండును గాక. యేసు నామములో. ఆమేన్.

213 సహోదరుడా, దేవుడు నిన్ను దీవించును గాక. నీవు దానిని నమ్ముచున్నావు, నీవు నమ్మడంలేదా? నీవు బాగవుతావు. అస్సలు ఏమియు సందేహించకు.

214 గుండె జబ్బును కలిగియుండుటకు చాలా యవ్వనస్థుడవు. దేవుడు నిన్ను బాగుచేస్తాడని నీవు నమ్ముచున్నావా? వెళ్ళి, ఇట్లు చెప్పుము, "ప్రభువా, నన్ను స్వస్థపరచినందుకు, నీకు కృతజ్ఞతలు."

215 దేవుడు ఆ కడుపు సమస్యను స్వస్థపరచి మరియు నిన్ను బాగుచేస్తాడని నీవు నమ్ముచున్నావా? వెళ్ళుము, సంతోషించుము, మరియు, "ప్రభువా నీకు కృతజ్ఞతలు," అని చెప్పుము.

216 ఆయన ఇంకను దేవుడైయున్నాడు, ఆయన కాడా? మీరు చేయవలసిన ఒకేఒక్కటి ఏమిటనగా కేవలం నమ్మడమే. అది నిజము కాదా? అంత్య దినములలో మనుష్యకుమారుని మీరు నమ్ముచున్నారా?

217 కొద్ది నిమిషాల క్రితం ఇక్కడ ఒకటి జరిగినది, మరియు నేను...అదెక్కడో కనుగొనుటకు ప్రయత్నిస్తున్నాను. ఎవరో విశ్వాసమును కలిగియుండి మరియు ఒకదానిని చేసారు. లేదా, బహుశా వచ్చే ఆదివారము నేను వారిని తీసుకుంటాను, లేదా తీసుకోగలిగినప్పుడు తీసుకుంటాను. నీవు—నీవు...అదిగో అది మరలా జరిగినది. నీవు నీ చేయిని పైకెత్తావు. దేవుడు ఆ గుండె జబ్బును స్వస్థపరచగలడని, నిన్ను బాగుచేయగలడని నీవు నమ్ముచున్నావా, బయట అక్కడున్న నీ—నీ కుమార్తెను బాగుచేయగలడని...నీవు దానిని నమ్ముచున్నావా? శ్రీమతి. నెఫ్, నీవు నమ్ముచున్నావా దేవుడు...లియో నెఫ్. నీవు నాకు తెలియదు, అయితే నీవు అదేయైయున్నావు. నీకు గుండె సమస్య ఉన్నది, మరియు నీ చిన్న పాపకు మూత్రపిండాల సమస్య ఉన్నది. ఆమె బాగవ్వబోవుచున్నదని నీవు నమ్ముచున్నావా? నీ విశ్వాసము నిన్ను బాగుచేస్తుంది. నీ హృదయమంతటితో నమ్ముము.

218 ఆ వెనుక కొలనులో, అక్కడ కడుపు సమస్యతో నిలబడియున్న నీవు, యేసుక్రీస్తు నిన్ను బాగు చేసాడు.

219 నీవు నమ్ముచున్నావా? ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు. ఇప్పుడు మనము ఒకరిపై ఒకరము చేతులుంచుదాము. ఓ, మనము ఉన్నట్టి ఘడియను గూర్చి ఆలోచించండి, కాలమును గూర్చి ఆలోచించండి. దేవుని కుమారుడైన, యేసుక్రీస్తు సన్నిధిలోనే మనము ఉన్నాము

అనేదానిని గూర్చి ఆలోచించండి. ఈ చివరి దినములలో ఆయన దీనిని చేస్తాడని ఆయన వాగ్దానం చేశాడు. నేను ఈ చేతిరుమాళ్ళపై నా చేతులుంచియున్నాను.

220 ప్రియమైన దేవా, ప్రజల శరీరములయొక్క స్వస్థత కొరకు నీవు ఈ చేతిరుమాళ్ళను ఆశీర్వదిస్తావని, యేసుక్రీస్తు నామములో నేను ప్రార్థించుచున్నాను.

221 ఇప్పుడు, మీరు ఒకరిపై ఒకరు చేతులుంచియున్నారు, మీలో ప్రతి ఒక్కరూ క్రీస్తు శరీరములోని అవయవములైయున్నారు. హృదయ రహస్యాలను బయలుపరచి మరియు ఈ విషయాలను చేస్తానని వాగ్దానం చేసిన అదే పరిశుద్ధాత్మ, ఆయనే మీలో ఉన్నాడు. మీరు ఆయనలో ఒక భాగమైయున్నారు, మరియు ఆయన మీలో ఒక భాగమైయున్నాడు. ఇప్పుడు, ఆయన దీనిని చెప్పియున్నాడు, "నమ్మినవారిని ఈ సూచక క్రియలు వెంబడించును." అది మీరే. "వారు రోగుల మీద చేతులుంచినప్పుడు, వారు స్వస్థత నొందుదురు." ఇప్పుడు, మీ కొరకు మీరు ప్రార్థించుకోకండి, మీరు మీ చేతులనుంచినట్టి వ్యక్తి కొరకు ప్రార్థించండి, ఎందుకనగా వారు మీ కొరకు ప్రార్థిస్తున్నారు. ఇప్పుడు మనము కలిసి ప్రార్థిద్దాము, మరియు ఈ భవనంలో ఒక్క బలహీనుడు కూడా ఉండకుండును గాక. నా ప్రియమైన సహోదరుడా, సహోదరీ, మనము ఇంకా ఎందుకని వేచియుంటాము, ఇదిగో అది ఇక్కడే ఉన్నది, మనము దేని గురించి మాట్లడుకున్నామో, ఆ పరిశుద్ధాత్మ, దేవుడు, సరిగ్గా ఇక్కడ ఉన్నాడు.

222 ప్రియమైన యేసు, మేము నీ సన్నిధిని గుర్తిస్తున్నాము. ఈ మధ్యనే ఒక దినమున ఆ చిన్న బిడ్డ, మరణమైయున్న తరువాత, విశ్వాస సహితమైన ప్రార్థన వలన నీవు ఆ బిడ్డను తిరిగి జీవములోనికి తీసుకొనివచ్చావు. ప్రియమైన దేవా, మేము వారిని చేరలేని అనేకమంది ఇక్కడున్నారు, సమయం గడిచిపోతుంది, అయితే వారు ఒకరిపై ఒకరు చేతులుంచియున్నారు. వారు విశ్వాసులైయున్నారు. మృతులలో నుండి లేచినవాడై నిన్నా, నేడు, మరియు నిరంతరము, ఒక్కటే రీతిగా ఉన్న ప్రభువైన యేసుక్రీస్తు సన్నిధిలో, మేము కూర్చొనియున్నాము.

223 సాతానా, నీవు ఓడించబడ్డావు! యేసుక్రీస్తు నిన్ను ఓడించాడు! ఆయన మృతులలో నుండి తిరిగిలేచి మరియు అంత్య దినములను గూర్చిన ఈ వర్తమానమును నిర్ధారిస్తూ, ఈ రాత్రి మా మధ్య నిలబడియున్నాడు. ఈ ప్రజలలో నుండి బయటకు రా! యేసు క్రీస్తు నామములో, వారిని విడిచిపెట్టు! "నా నామమున వారు దయ్యములు వెళ్ళగొట్టుదురు," మరియు నీవు వెళ్ళగొట్టబడ్డావు. యేసు క్రీస్తు నామములో, ఈ సంఘ సమూహమును విడిచివెళ్ళు!

224 ఇప్పుడు మీలో మీ స్వస్థతను అంగీకరిస్తున్న ప్రతిఒక్కరూ, లేచి మీ పాదములపై నిలబడండి. మీ స్వస్థతను స్వీకరిస్తున్న ప్రతి ఒక్కరూ, లేచి మీ పాదములపై నిలబడండి. ఇప్పుడు మీ చేతులను పైకెత్తి ఆయనను స్తుతించండి!

"నేను ఇప్పుడు నా స్వస్థతను స్వీకరిస్తున్నాను," దానిని దేవునితో చెప్పండి. "నేను ఇప్పుడు నా స్వస్థతను స్వీకరిస్తున్నాను. నీవు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్న, క్రీస్తువు. నేను ఇప్పుడు నిన్ను నమ్ముచున్నాను, నా అవిశ్వాసము విషయములో నీవు నాకు సహాయం చేయుము. ఆమేన్."

నేను ఆయనను స్తుతిస్తాను, నేను ఆయనను స్తుతిస్తాను,

పాపుల కొరకు వధించబడిన గొర్రెపిల్లను స్తుతించండి;
సమస్త జనులారా, ఆయనకు మహిమను చెల్లించండి,
ఏలయనగా ఆయనయొక్క రక్తము ప్రతి మరకను
కడిగివేసినది.

225 మీరు ఆయనను ప్రేమించడంలేదా? [సంఘము, "ఆమేన్" అని చెప్పుచున్నది.—సంపా.] అలాగైతే మనము ఆయనను స్తుతించుదాము. ఇక్కడున్న సహోదరుడు వచ్చి మనకు వీడ్కోలు చెప్పుచుండగా, ప్రతి ఒక్కరూ, మీ చేతులు పైకెత్తి, ఆయనను స్తుతించండి.

65-0718E ఋతువునకు తగిన ఆత్మీయ ఆహారము
బ్రాన్‌హాం టెబర్నకల్
జఫర్‌సన్‌విల్, ఇండియానా అమెరికా

TELUGU

©2024 VGR, ALL RIGHTS RESERVED

Voice Of God Recordings, India Office
19 (New No: 28) Shenoy Road, Nungambakkam
Chennai 600 034, India
044 28274560 • 044 28251791
india@vgroffice.org

Voice Of God Recordings
P.O. Box 950, Jeffersonville, Indiana 47131 U.S.A.
www.branham.org

కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హోం ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org